RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 136 పేజీలు: 08 బుధవారం29 అక్టోబర్2025



## ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, మహా కూటమి శుక్రవారం తన ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేసింది. దీనికి "బీహార్ కా తేజస్వి ప్రణబ్" అని పేరు పెట్టారు.తేజస్వి యాదవ్ నాయకత్వంలో విడుదల చేసిన ఈ మానిఫెస్టోలో, ఉపాధి, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తామని మహా కూటమి హామీ ఇచ్చింది. ఈ మేనిఫెస్టో కేవలం ఎన్నికల వాగ్దానాలు మాత్రమే కాదని, బీహార్ పునర్నిర్మాణానికి ఒక బ్లూప్రింట్ అని మహా కూటమి పేర్కొంది.



## సినీ కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం..

ప్రజా గొంతుక డెస్క్ సినీ కార్మికులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు.కార్మికులకు సినిమా లాభాల్లో వాటాలు ఇస్తేనే టికెట్ రేట్ల పెంపు ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. సినీ కార్మికులకు 10 కోట్ల రూపాయల ఫండ్ తాను ఇస్తానని చెప్పారు. డిసెంబర్ 9న సినిమా ఇండస్ట్రీ కోసం మరిన్ని వరాలు ప్రకటిస్తానని అన్నారు.సినీ కార్మికుల పిల్లలకు కార్పొరేట్ స్థాయి స్కూల్ నిర్మిస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తామని చెప్పారు. ఇక భారత్ ఫ్యూచర్ సిటీలో సినీ పరిశ్రమకు ప్రాధాన్యం ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## అన్నదాతలకు కేంద్రం శుభవార్త

ప్రజా గొంతుక డెస్క్ బీహార్ ఎన్నికల వేళ అన్నదాతల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ఫర్టిలైజర్ సబ్సిడీకి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.రూ.3,000 కోట్ల రూపాయల సబ్సిడీకి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది

## భారీగా తగ్గిన బంగారం ధరలు

ప్రజా గొంతుక డెస్క్ బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. తులం బంగారం ధర రూ.2 లక్షలకు చేరుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇలాంటి సమయంలో బంగారం ధర ఒక్కసారిగా పడిపోయింది.. మంగళవారం 10 గ్రాముల బంగారం ధర రూ.1.18 లక్షలకు, కిలో వెండి ధర రూ.1,41 లక్షలు చొప్పున పలికాయి.



## లొంగిపోయిన వారిని కాపాడుకుంటాం



ప్రజా గొంతుక డెస్క్ పోలీసుల ఎదుట లొంగిపోతున్న మావోయిస్టులను కాపాడుకుంటామని డీజీపీ శివధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. 45 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) బండి ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ మేరకు వారిద్దరూ డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం లొంగిపోయారు.

## మొంథా తుపానుపై ముందస్తు చర్యలు



ప్రజా గొంతుక డెస్క్ మొంథా తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మంత్రి నారా లోకేష్ తెలిపారు.

## కేసులు నిజమైతే హైదరాబాద్ వీడతా

ప్రజా గొంతుక డెస్క్ నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులకి గట్టి సవాల్ విసిరారు. తనపై పెట్టిన కేసులు నిజమైతే తాను రాజకీయాలని వదిలి హైదరాబాద్ విడిచి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. కానీ ఆ కేసులు ఫాల్స్ అని తేలితే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 20 నుంచి 30 తప్పుడు కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు ప్రచారం చేయడంపై బీఆర్ఎస్ నేతల కుట్ర ఉందని విమర్శించారు నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ నొక్కిచెప్పారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం29 అక్టోబర్2025

## మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి పట్ల నాగు నాయక్ సంతాపం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.సత్యనారాయణ రావు మృతి వార్త ఎంతో బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఈనెల 30న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందు ను జయప్రదం చేయండి.




ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాగం శ్రీకాంత్ ఈదునూరి అభినవ్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ ,మంచిర్యాల జిల్లా మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్ష-కార్యదర్శి దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8,614 కోట్ల రూ౦ఎల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధుల విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, అంతే కాదు పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకునేందుకు ఆ నాటి రాజశేఖర్ రెడ్డి హయాంలో తీసుకొచ్చిన స్కాలర్షిప్ పథకంలోని పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేస్తాము అని ఇచ్చిన మాటను అమలు జరపాలని తక్షణమే పెండింగ్ లో ఉన్న 8,614 కోట్ల రూ౦ఎల స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఏదైతే దసరా సెలువులకు ముందు ప్రైవేట్ యాజమన్యాలతో చర్చలు జరిపి 1200 కోట్ల రూ౦ఎలు దసరా సెలువులలో 300కోట్లు, దీపావళి సెలువులకు ముందు 300కోట్లుతో పాటు డిసెంబర్ నెలలో 600 కోట్లు విడుదల చేస్తాము అని ఇచ్చిన హామీని నెరవేర్చాలని విద్యార్థులకు న్యాయం చేయాలనీ భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ)గా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు, పోరాటాలతో ప్రజాపాలన ప్రభుత్వానికి మంచి గుణపాఠంతో పాటు వివిధ కార్యక్రమాలతో పోరాటాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరిస్తున్నాము. అదేవిధంగా ఈనెల 30వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్తంగా బందు కు సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రైవేట్ ప్రొఫెషనల్ డిప్లమో కళాశాల యూనివర్సిటీలు బంధుని జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు హర్షవర్ధన్, ప్రతీక్, ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన చింతల కర్ణాకర్ రెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 28: మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామానికి చెందిన ఈరబోయిన లచ్చవ్వ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ప్రజాపద్బాంధవుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి వారి కుటుంబానికి తన సొంత నిధులనుండి అక్షరాల 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు మరియు టీం సీకేర్ యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరా మహిళా డైరీ పథకం
### నిరుపేద మహిళలకు చక్కటి ఆర్థికాభివృద్ధి



పశు వైద్యాధికారి ఉమా కుమారి.. ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలో రాయపట్నం, జిలుగుమాడు గ్రామాలలో పశు వులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలు మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఉమకుమారి ఆధ్వర్యంలో టీకాలు వేసినారు.ఈ సందర్భంగా టీకాల నివారణలో భాగంగా రాయపట్నం గ్రామంలో ఇందిరా మహిళ డైరీ పథకం ద్వారా పాడి పశువులు తీసుకున్న గేదెలను పర్యవేక్షించి వాటి ఆరోగ్య రక్షణ, సమీకృతపోషణ, పాల ఉత్పత్తి గురించి లబ్ధిదారులతో మాట్లాడి వారి నుండి పెంపకం వివరాలు తెలుసుకొని అధిక పాల ఉత్పత్తికి ఆర్థికాభివృద్ధికి శాస్త్రీయ పద్ధతిలో పెంపకం గురించి వివరించినారు ఈ సందర్భంగా"అల్ప ఆదాయం కలిగిన నిరుపేద మహిళలకు ఇందిరా మహిళా డైరీ పథకం సువర్ణవకాశమని" పశువుల పెంపకం మరియు మరియు వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ గ్రామంలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రాలు పశువుల లబ్ధిదారులు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడపిల్లల అమ్మకాలపై సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలి....

కారంపూడి ధనలక్ష్మి......జిల్లా సహాయ కార్యదర్శి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం,నల్లగొండ జిల్లా.నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:28 మహెూదయాజి నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండాకు చెందిన కుర్రబాబు %-% పార్వతిల దంపతులు జీవనోపాధి కోసం నల్లగొండలో కూలీ పనులు చేస్తూ ఉంటూ, తమ చిన్న కుమార్తెను దళారీల ద్వారా అమ్మినట్టు వెలుగులోకి వచ్చిన దారుణ సంఘటనపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది.ఈ ఘటన మానవతను మచ్చపెట్టే స్థాయిలో ఉంది. పేదరికం, అవగాహన లోపం, నిరక్షరాస్యత, ఆర్థిక భారాల వలన ఇటువంటి ఘోరాలు జరుగుతున్నాయి. మహిళల రక్షణ, ఆడపిల్లల భద్రత పట్ల సమాజం, ప్రభుత్వం, చట్ట అమలు సంస్థలు అప్రమత్తంగా వ్యవహరించవలసిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము.అందువలన, ఈ ఘటనపై తక్షణం సమగ్ర విచారణ జరిపి, దళారీలతో పాటు దీనికి కారణమైన వారిని గుర్తించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మనఃపూర్వకంగా కోరుతున్నాము. అంతేకాకుండా, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామీణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.మీ దృష్టిని ఈ దారుణ అంశంపై ఆకర్షిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని మనవి.




## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 28: మెదక్ జిల్లా. శివంపేట మండలం,చిన్నగొట్టి ముక్కుల గ్రామనికి చెందిన కమ్మరి జ్యోతి కుటుంబనికి 26,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రెడ్డి సహకారంతో,శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో, లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్న గొట్టుముక్కల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం ఛట్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్




ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 28బొల్లారం ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా నిర్వహించుకునే ఛట్ పూజ పురస్కరించుకొని సోమవారం సాయంత్రం బొల్లారంలో ఏర్పాటు చేసిన ఛట్ పూజా కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉత్తర భారతీయులకు శు భాకాంక్షలు తెలియజేశారు మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అందరికీ సమప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు పటాన్చెరు నియోజకవర్గంలో నివసించే ప్రతి ఒక్కరూ స్థానికులే అని అన్నారు

## ఉత్తర భారతీయుల ఛాత్ పూజ వేడుకల్లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్ సూర్యారాధనతో ముగిసిన దీక్షలు



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 28 పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్ట వద్ద మంగళవారం ఉదయం ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా ఎస్పీ పంకజ్ గూడెం మధుసూదన్ రెడ్డి విజయ్ విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉత్తర భారతీయ సమాజానికి చెందిన మహిళలు పురుషులు కుటుంబ సమేతంగా హాజరై భక్తిశ్రద్ధలతో సూర్యారాధన చేశారు సూర్యోదయం సమయంలో చెరువులో నీరాడి ఆరతులు సమర్పించారు



## సింగరేణి జాబ్ మేళాలు సక్సెస్

ఆరు నెలల్లో 23,650 మందికి కొలువులు! ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 28/ కొత్తగూడెం తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో విజయవంతంగా కొనసాగుతోంది. గత ఆరు నెలల కాలంలో ఏడు పట్టణాల్లో సింగరేణి సహకారంతో నిర్వహించిన మెగా జాబ్ మేళాల ద్వారా 23,650 మంది యువత ప్రైవేటు రంగంలో కొలువులు దక్కించుకున్నారు. మొత్తం 66,965 మంది నిరుద్యోగులు ఈ మేళాల్లో పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుల ఆలోచనల మేరకు ప్రారంభమైన ఈ కార్యక్రమాలు మధిర, భూపాలపల్లి, గోదావరిఖని, వైరా, హుజూర్ నగర్, సత్తుపల్లి, బెల్లంపల్లిలలో ఘనంగా జరిగాయి. ఒక్కో మేళాలో 100 నుంచి 250 కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేశాయి.సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ... సింగరేణి తన సామాజిక బాధ్యతలో భాగంగా ఈ మేళాలకు పూర్తి సహకారం అందించిందని, త్వరలోనే కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆసిఫాబాద్ వంటి ప్రాంతాలలో కూడా ఉద్యోగ మేళాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## మధిరలో ఘనంగా మంత్రి పొంగలేటి

# శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు..







ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మధిరలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనన్న నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండి ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఈ సందర్భంగా కోరారు. అనంతరం స్థానిక కేవీర్ హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి అనేకమంది అభిమానులు రక్తదానం చేసివారి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి యన్నం కోటేశ్వరరావు కటికల సీతారాంరెడ్డి అమరవాది సత్యనారాయణ రెడ్డి యర్రగుంట రమేష్ మొగిలి అప్పారావు కపిలవాయి సత్యనారాయణ రాజు బండి వెంకటేశ్వర్లు ఐలూరి జనార్ధన్ రెడ్డి లక్ష్మారెడ్డి ఇరుగు పుల్లారావు పూర్ణయ్య సుభాష్ నరసింహారావు బుర్రా వెంకటనారాయణ బాధా కృష్ణారెడ్డి గుండా వీరారెడ్డి గొడుగు కృష్ణ నరోత్తమ రెడ్డి గాలి కృష్ణ గుండ్ల రత్నబాబు, చిలకా రాజేంద్ర ప్రసాద్ వెంపాటి ప్రభాకర్ షేక్ సలీం అక్కినపల్లి నాగేశ్వరావు రాము సోమ రవికాంత్ తమ్మిశెట్టి బాలకృష్ణ కాశి కోటేశ్వరరావు కూరపాటి రమేష్, ఇర్మియా వెంపాటి రమేష్ దోర్నాల మణిబాబు తుపాకుల శ్రీనివాసరావు యర్రం శ్రీనివాసరెడ్డి, జాన్ రెడ్డి వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రాసన ఉత్సవం

జగిత్యాల జిల్లా అక్టోబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం నందు టిచర్ సైన్ల రజిత అన్నప్రాసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జానకి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ఎంతో బలవర్ధకమైనని బాలింతలు గర్భవతులు, పిల్లలకు పోషక విలువలు పెంపొందించడంలో అంగన్వాడి కేంద్రాలు అందించే ఆహారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్య సూత్రాల మీద ఆకు కూరగాయలు వాటి ప్రాధాన్యత బలమైన ఆహార పోషకాలు విలువలపై తెలిపారు గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ బాలింతలు గర్భవతులు పిల్లలు పాల్గొన్నారు



# జేబీ ఇన్ఫ్రా గ్రూప్ ఆధ్వర్యంలో

## ఆర్.ఇ.యూ టీం సమాజ సేవతో ముందుకు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- జేబీ ఇన్ఫ్రా గ్రూప్ ఆధ్వర్యంలో (ఆర్.ఇ.యూ) టీం ప్రపంచానికి కొత్త సందేశాన్ని అందిస్తోంది. సంస్థ ఫౌండర్లు సురేందర్ నీలకంఠం, లింగన్న, చందు, చంద్రశేఖర్ రెడ్డి, ఉమర్ ఖాన్ నాయకత్వంలో ఈ టీం విద్య, మార్కెటింగ్, వినోదం రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టిస్తోంది.టీం నిర్వహిస్తున్న ఈ.ఈ.ఈ కోర్సు ( ఎడ్యుకేషన్,ఎర్నింగ్,ఎంటర్టైన్మెంట్ ) ద్వారా యువతకు రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులపై అవగాహన కల్పించడంతో పాటు మార్కెటింగ్ రంగంలో సంపాదనకు దారితీస్తోంది. అంతే కాకుండా క్రికెట్, ఇండోర్-అవుట్డోర్ గేమ్స్, ఫారెన్ ట్రిప్స్ వంటి వినోద కార్యక్రమాల ద్వారా సభ్యుల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తోంది. సంస్థ ప్రధాన లక్ష్యం ప్రతి సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో ప్లాట్లు అందించడం మరియు సమాజ సేవ చేయడం అని నిర్వాహకులు తెలిపారు. తాజాగా నిర్వహించిన ఆర్.ఇ.యూ టీం మంత్లీ క్రికెట్ మ్యాచ్లో జీ.ఎం వి.నరేష్ యాదవ్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. కేవలం 57 బంతుల్లో 101 పరుగులు చేసి జట్టును విజయవంతం చేశారు. ఆయన సెంచరీతో మ్యాచ్ రసవత్తరంగా సాగింది.ఈ విజయానికి కృషి చేసిన మేనేజ్మెంట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సభ్యులందరికీ ఆర్.ఇ.యూ టీం ధన్యవాదాలు తెలిపింది."ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో సమాజ సేవలో మరింత చురుకుగా ముందుకు సాగుతామని నిర్వాహకులు వెల్లడించారు.

# ఏటూర్ నాగారం ఐటిడిఏ ముట్టడిని జయప్రదం చేయండి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: నవంబర్ 3న ఏటూర్ నాగారం లో జరిగే ఐటిడిఏ కార్యాలయ ముట్టడికి ఆదివాసీలంతా ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందే మల్లు దొర పిలుపునిచ్చారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలో పలు గిరిజన గ్రామాలలో ఆయన పర్యటించి కరపత్రాలను విడుదల చేశారు. ఆదివాసీల ఫలాలను దోచుకుంటున్న లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ప్రధాన డిమాండ్ తో విడతల వారీగా ఆదివాసీలు తమ సత్తా చాటాలని చెబుతూ ఇందులో భాగంగానే ఏటూరు నాగారం ఐటిడిఏ కార్యాలయా ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురసం వెంకటేశ్వరరావు, కనితి సత్తిబాబు, జేఏసీ నాయకులు తెల్లం రామకృష్ణ, రేసు ఆదినారాయణమూర్తి, నరసింహారావు, వరుస ముద్ద రాజు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గరిబోడి భూమిపై రియల్ ముఠా డేగ కన్ను

# ప్రజాగొంతుక కథనానికి స్పందన..



ప్రజాగొంతుక// హత్నూర//అక్టోబర్28//గరిబోడి భూమిపై రియల్ ముఠా డేగ కన్ను కథనానికి టి జి ఐ ఐ సి అధికారులు స్పందించారు.ముచ్చర్ల గ్రామ శివారులోని 98 సర్వే నంబర్ లోని ప్రభుత్వ భూమి కబ్జా చేసి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు వచ్చిన కథనాలను చూసి టి జి ఐ ఐ సి అధికారులు తమ సిబ్బంది నీ పంపించి బోర్డును ఏర్పాటు చేయించాలన్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు ఏరియా టి జి ఐ ఐ సి కమిషనర్ మాట్లాడుతూ ముచ్చర్ల గ్రామ శివారులోని 98 సర్వే నంబర్ లో గల 33 గుంటల భూమిలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని , ఇ క ముందు అలా జరగకుండా ఉండాలని ఆ భూమిలో బోర్డు ఏర్పాటు చేసినట్లు టి జి ఐ ఐ సి కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు.కాగ 98 సర్వే నంబర్ లో ఇంకా ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారుతెలిపారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ రామారెడ్డి. ప్రజాగొంతుక. న్యూస్. కరుణాకర్. రామారెడ్డి తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్బంగా భూ భారతి రెవెన్యూ సదస్సులలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అలాగే, (%ూ×=%) ఎన్నికల నిబంధనల మేరకు శనివారం లోగా సమయానికి పూర్తిచేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం క్రమబద్ధంగా నిర్వహించాలంని సూచించారు.ఎస్.ఐ.ఆర్ అమలు కోసం చేపడుతున్న కసరత్తు గురించి మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2002 ఓటరు జాబితాలో 2025 ఓటరు జాబితాను జాగ్రత్తగా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని, తప్పిదాలకు తావు లేకుండా మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. బీ ఎల్ ఓ సూపర్వైజర్లు ఒక్కో పోలింగ్ స్టేషన్ వారీగా బీ ఎల్ ఓలతో స్వీయ పర్యవేక్షణలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా జరిపించాలని అన్నారు. ఇందులో డి ఆర్ ఓ.మదన్ మోహన్, తహసిల్దార్ ఉమలత,రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

# కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పాపాయపల్లి గ్రామస్తులు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామంలోని నాయకులు గ్రామ సమస్యలపై గ్రామ అభివృద్ధికి కావలసిన పరిణామాలను గ్రామ నాయకులు అందరూ కలిసి కేంద్ర మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి గ్రామ సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ చైర్మన్ సంజీవరావు రాములు , రాకేష్ రాజు అశోక్ మధు మరియు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.సదా శివనగర్ మండల కేంద్రం, రాంరెడ్డి మండలం లోని ఉప్పల్ వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు తుపాను ప్రభావం వలన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలో అన్ని వరి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను చేయాలనీ, రైతులు నష్టపోకుండా, ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లతో పాటు అవసరమైన సౌకర్యాలు వెంటనే వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులను ఆదేశించారు.రానున్న రోజుల్లో వర్షా ప్రభావంతో అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కాగా, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. కేంద్రాల వద్ద వడ్ల కాంటాలను పరిశీలించి, వాతావరణం బాగలేనందున కాంట వేసిన బస్తాలు సంరక్షించుకోవాలని సెంటర్ ఇంఛార్జ్కి , సంఘ కార్యదర్శికి సూచించారు కొనుగోలు కేంద్రాలను రైతుల తమ పంటను తీసుకోవచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం ,తదితర పాటించాలని , వర్షం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వడ్ల కుప్పలు వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే రైస్ మిల్లు వద్ద వడ్ల సంచులు దించుకున్న వెంటనే, రిసిప్ట్ పొంది వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయవలసిందిగా సెంటర్ ఇంఛార్జ్కి సూచించారు.జిల్లాలో మొత్తం 427 కేంద్రాలు, 233 ఫాక్స్ కేంద్రాలు, 193 ఐకెపి, గ్రేడ్ ఎ రకం రూపాయల క్వింటాలుకు 2389, సాధారణ రకం క్వింటాలుకు 2369 కలెక్టర్ వెంట డిప్యూటి కలెక్టర్ రవితేజ, %ఎతీశీ% మదన్ మోహన్ %ఐజూ% రామ్మోహన్ క్లస్టర్ ఆఫీసర్ లక్ష్మణ్ , %ఐవీ, ఐజూూ (జూ)ూూ, ూజూూ% సంఘ కార్యదర్శులు, సెంటర్ ఇంఛార్జ్లు పాల్గొన్నారు.

## జిన్నారం మున్సిపల్ పరిధిలో సదర్ సమ్మేళన

# మహోత్సవంలో మధు యాదవ్

## తన దున్నపోతులతో పాల్గొనడం జరిగింది



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 28 జిన్నారం మున్సిపల్ పరిధిలోని సదర్ సమ్మే ళనం మహోత్సవంలో అనేక గ్రామాల నుండి యాదవ సంఘం నుండి దున్నపోతులను తీసుకురావడం జరిగింది అనంతరం దున్నపోతుల విన్యాసాలతో యాదవులు తమ దున్నపోతుల విన్యాసాలు ప్రతిభను చూపించారు రొయ్యపల్లి నుండి యాదవ సంఘం తరఫున మధు యాదవ్ తన దున్నపోతులను సదర్ మహా సమ్మేళనం మహోత్సవంలో తన దున్నపోతుల విన్యాసనాలకి మొదటి బహుమతి అందించడం జరిగింది అనంతరం మధు యాదవ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి తాను జిన్నారం మండల్ ఉన్నప్పటి సంధి తన దున్నపోతులు తీసుకు రావడం వాటి ప్రతిభను చూపించడం ఇప్పటివరకు సదరును ప్రతి ఏటా తన దున్నపోతులు పాల్గొంటాయని మొదటి బహుమతి రావడం చాలా ఆనందంగా ఉంది అంటూ మధు యాదవ్ తన మాటలు ద్వారా చెప్పడం జరిగింది



# పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదానం చేసిన పోలీస్ సిబ్బంది

ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (అక్టోబర్ 28) : హనుమకొండ జిల్లా పరకాల డివిజన్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పరకాల పోలీస్ డివిజన్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పరకాల, ఆత్మకూర్, శాయంపేట సర్కిళ్లకు చెందిన సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు "అమరవీరుల త్యాగాలు మనందరికీ ప్రేరణ. వారి జ్ఞాపకార్థం రక్తదానం చేయడం సామాజిక బాధ్యత" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతి కుమార్, ఆత్మకూర్ సీఐ సంతోష్, శాయంపేట సీఐ రంజిత్ రావ్, శాంపేట ఎస్సై పరమేశ్వర్, ఆత్మకూర్ ఎస్సైతిరుపతి, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం29 అక్టోబర్2025

# రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా. కలెక్టర్.



ఎస్ ఐ. ఆర్. ప్రక్రియ ను పక్కాగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ రామారెడ్డి. ప్రజాగొంతుక. న్యూస్. కరుణాకర్. రామారెడ్డి తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యూ సదస్సులలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అలాగే, (%వా×=%) ఎన్నికల నిబంధనల మేరకు శనివారం లోగా సమయానికి పూర్తిచేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం క్రమబద్ధంగా నిర్వహించాలంని సూచించారు.ఎస్.ఐ.ఆర్ అమలు కోసం చేపడుతున్న కసరత్తు గురించి మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2002 ఓటరు జాబితాలో 2025 ఓటరు జాబితాను జాగ్రత్తగా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని, తప్పిదాలకు తావు లేకుండా మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. బీ ఎల్ ఓ సూపర్వైజర్లు ఒక్కో పోలింగ్ స్టేషన్ వారీగా బీ ఎల్ ఓలతో స్వీయ పర్యవేక్షణలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా జరిపించాలని అన్నారఇందులో డి ఆర్ ఓ.మదన్ మోహన్, తహసిల్దార్ ఉమలత,రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆశాలకు ఓరియంటేషన్ కార్యక్రమం

మాతా శిశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 28 / కొత్తగూడెం: కలెక్టర్ ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా కార్యకర్తలకు .2025 అక్టోబర్ 28 మంగళవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశలకు దిశానిర్దేశం చేశారు.డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ.. ఎంసీహెచ్ సర్వీసుల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సేవల్లో భాగంగా మూడు నెలల్లోపు గర్భిణీ స్త్రీల నమోదు తప్పనిసరిగా చేయాలి.నమోదు ద్వారా హై-రిస్క్ గర్భిణులను గుర్తించి, వారి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అయ్యేలా చూడాలి.తాత్కాలిక పద్ధతులు మరియు కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించేలా ప్రజలను ప్రోత్సహించాలి.బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు తాగించడం, ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇచ్చేలా చూడాలి. శిశువులకు సకాలంలో టీకాలు ఇప్పించేలా పర్యవేక్షించాలి. అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో 12 రకాల ఆరోగ్య సేవలను ప్రజలకు తెలియజేయడంలో చురుకుగా పనిచేయాలని కోరారు. అలాగే గ్రామ స్థాయిలో సకాలంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్స్ వివిధ అంశాలపై ఆశాలకు అవగాహన కల్పించారు: డాక్టర్ మధు వరుణ్: ఎన్సీడీకి - అంటువ్యాధులు కానివి సంబంధించిన అన్ని కార్యక్రమాలపై అవగాహన.డాక్టర్ పుల్లారెడ్డి టీబీ (క్షయ) మరియు లెప్రసి (కుష్టు వ్యాధి) పై అవగాహన. డాక్టర్ తేజస్విని టీకాల (ఇమ్యూనైజేషన్) కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ స్పందన, డెమో సెక్షన్ నుంచి శ్రీనివాసులు, టి. రమాదేవి హెచ్ ఇ డి. పరంగిని హెచ్ ఈ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది







ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు భారీ వర్షాలు తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం. మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు.పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు. మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా)వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు. భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని కాలుష్యం విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు.ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్ వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు బిగ్ షాక్



టిఆర్పీ లో చేరిన పెన్ పహాడ్ మాజీ జడ్పిటిసి మామిడి అనిత అంజయ్యప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 28)సూర్యాపేట: సూర్యాపేట జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. పెన్ పహాడ్ మాజీ జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, తుమ్మల పెన్ పహాడ్ మాజీ ఎంపిటిసి ఉప్పల మల్లయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం హైదరాబాదులోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవు ల ఆధ్వర్యంలో టిఆర్పీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసమాజంలో సింహాభాగం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోనే రాజ్యాధికారమే లక్ష్యంగా స్థాపించిన టిఆర్పీ బహుజన వాదంతో దూసుకెళ్తుందని పునరుద్ఘాటించారు.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు దక్కకుండా అడ్డుకుంటున్న అగ్రకుల పార్టీలకు ఇక చెమటలు పట్టడం ఖాయమని తెలిపారు. అగ్రవర్ణ పార్టీలకు బహుజనులు ఊడిగం చేయటం ఎన్నాళ్ళు ఎన్నికల్లో యంత్రాల్లా వాడుకుంటున్న అగ్రకులాల వారి ఆటలు ఇక సాగవు సాగనియ్యమని చెప్పారు. రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం దిశగా టిఆర్పి ఆధ్వర్యంలో బహుజన కులాల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో ముందుకెళ్తామనిఅగ్రవర్ణ పార్టీలో ఉన్న బహుజనులారా మేల్కొనండి. టిఆర్పీ లో భాగస్వాములవుదాం. రండి కదలి రండి అని పిలుపునిచ్చారు. బహుజనులకు సరైన వేదిక,జన గొంతుక, టిఆర్పి పార్టీ ఏడు దశాబ్దలుగా బీసీలను అణగదొక్కుతున్న అగ్రకులాలకు చెక్ పెట్టేలా టిఆర్పీని విస్తరిద్దాం, బలోపేతం చేద్దాం, బహుజనుల సుదీర్ఘ కోరిక నెరవేరేలా గొంతు ఎత్తుదామని అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా నాయకులు మీర్ అక్బర్, ఆవుల అంజయ్య యాదవ్, బొల్లె సైదులు, మామిడి ఉదయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణతోనే బడుగులకు న్యాయం



రాజ్యాధికారం సాధించాలని కపిలవాయి దిలీప్ కుమార్ పిలుపు ప్రజా దర్బార్ అక్టోబర్ 28/ కొత్తగూడెం :రాష్ట్రీయ లోక్దళ్ (ఆర్ఎల్డీ) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో సామాజిక తెలంగాణ ఏర్పడితేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఉద్ఘాటించారు. ఇటీవల కాలంలో బీసీలలో చైతన్యం పెల్లుబికి వచ్చిందని, అగ్రవర్ణాల దోపిడీ పాలనను అంతం చేయాలంటే బీసీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలతో జతకట్టి రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.కొత్తగూడెంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ... బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేస్తే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు.జోనల్ సిస్టం అక్రమాలు: రాష్ట్రంలో జోనల్ సిస్టం అమలు అవుతుందో లేదో తెలియని పరిస్థితిలో, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, వారి అనుచరులు మాత్రం రాష్ట్రాన్ని జోనల్గా విభజించి భూదందాలు, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.సింగరేణి సంస్థ లాభాల ఆశతో పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఓపెన్ కాస్ట్ మైనింగ్ ఆపివేసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అండర్ గ్రౌండ్ మైనింగ్ మాత్రమే చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో అవినీతి, దోపిడీ జరుగుతున్నందున, కేంద్రానికి 49 శాతం వాటా ఉన్న దృష్ట్యా, ఈ అంశంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని ఆర్ఎల్డీ డిమాండ్ చేసింది.ఖమ్మం, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ప్రాంతాలలో పోడు భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.నిరుద్యోగుల వంచన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను వంచించిందని కపిలవాయి దిలీప్ కుమార్ విమర్శించారు. ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆర్ఎల్డీ డిమాండ్ చేస్తోందన్నారు. నిరుద్యోగ భృతిని కూడా పాత బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు శిక్షణ ఇస్తామని ప్రారంభించిన స్కిల్ యూనివర్సిటీ ఏడాదిన్నర గడిచినా ఒక్క బ్యాచ్కూ శిక్షణ ఇవ్వలేకపోయిందని ఎద్దేవా చేశారు. దీనికి ప్రత్యామ్నాయంగా, టీఆర్ఎల్డీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు శ్రీ జయంత్ సింగ్ సహకారంతో ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో ప్రతి రెండు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. ఈ వివరాలను టీఆర్ఎల్డీకి చెందిన "లక్ష్యం" యూట్యూబ్ ఛానెల్లో తెలుసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కూడా వంచించిందని, ఎన్నికల ముందు ప్రకటించిన తులం బంగారం, నెలకు రూ. 2500 భృతి వంటి హామీలు ఏమయ్యాయో అర్థం కావడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు బీరప్ప, ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్ దొర, నూనె భాస్కర్ రావు, రిషబ్ జైన్, నరసింహారావు, సుధాకర్, జీ.వి. రిషబ్, జైన్ తదితర నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. బుల్లెట్ వెంకన్న ఆధ్వర్యంలో టీఆర్ఎల్డీ కళా బృందం ప్రదర్శనలు నగర ప్రజానీకాన్ని ఆకట్టుకున్నాయి.

# జాతీయ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం.



హాజరైన స్టేట్ వీబీరి అసిస్టెంట్ డైరెక్టర్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 28: మెదక్ జిల్లా. గ్రామంలోమండలం, గూడూరు గ్రామంలో పశువులలో వేసే గాలి కుంటూ టీకాలను మానిటర్ చేయడానికి వెటరినరీ బయాలజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుండి డాక్టర్. శిరీష రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ మేడం ఫీల్డ్ విజిట్ చేయడం జరిగింది.గాలికుంటూ టీకాలను సకాలంలో తీసుకోవడం వలన పశు వులలో గాలికుంటూ వ్యాధిని నివారించంచవచ్చు. అని చెప్పాడం జరిగినది %వ% ప్రోగ్రాం ఈ నెల 15 నుండి నవంబర్ 14 వరకు జరుగుతుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యధికారి డాక్టర్ జె . సంధ్య రాణి, విఏ కీర్తి, ఓస్ వెంకట్, గోపాలమిత్ర గణేష్ పాల్గొనడం జరిగింది.చెన్నాపూర్ లో గాలి కుంటూ టీకాల కార్యక్రమంని వీబీరి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్.శిరీష మేడం పరిశీలించడం జరిగింది.ఇందులో డాక్టర్. ఏ ప్రియాంక పశువైద్యాధికారి, భాగ్యలక్ష్మి, ఓఎస్ ఎల్లయ్య పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# వైద్య అధికారులకు శిక్షణ తరగతులు పూర్తి

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 28/ కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) జయలక్ష్మి ఐ.డి.ఓ.సి. భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయంలో జిల్లా వైద్య అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించింది.నవంబరు 1 నుండి 7 వరకు జిల్లా అంతటా జరగనున్న ఉమ్మడి సమీక్షా కార్యక్రమం (కామన్ రివ్యూ మిషన్ - సీఆర్ఎం), జాతీయ ఆరోగ్య పథకం (నేషనల్ హెల్త్ మిషన్ - ఎన్‌హెచ్ఎం) నేపథ్యాన్ని అనుసరించి, ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్ఓ జయలక్ష్మి తెలియజేసింది. త్వరలో కేంద్ర జాతీయ ఆరోగ్య పథకం బృందం జిల్లాను సందర్శించనున్న కారణంగా ముందస్తు ఏర్పాట్లలో భాగంగా వీటిని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య పథకం అమలులో ఆశ కార్యకర్తల నుండి క్షేత్ర (ఫీల్డ్) స్థాయి వరకు అందరూ సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించింది.ఆమె ఆరోగ్య కేంద్రాలలో పూర్తి స్థాయిలో పత్రాలు (రికార్డులు) నిర్వహించాలని, సమయపాలన పాటించాలని, వైద్య సిబ్బంది ఎవరూ సెలవు పెట్టకుండా విధుల్లో ఉండాలని ఆదేశించింది.అదేవిధంగా, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, పరిశుభ్రత మరియు ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు జాతీయ ఆరోగ్య పథకం లక్ష్యాలను వివరించి, వారిని భాగస్వామ్యం చేయాలని సూచించింది.ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్ఓ సైదులు (భద్రాచలం), ఉప డీఎంహెచ్ఓ చైతన్య (భద్రాచలం), కార్యక్రమ అధికారులు, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) వైద్య అధికారులు పాల్గొన్నారు.



# మెగా రక్తదాన శిబిరం నిర్వహించిన పోలీస్ శాఖ

చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) మంగళవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా చౌటుప్పల్ పోలీస్ శాఖ జి. మన్మథ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ రక్తదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఎసిపి పి.మధుసూదన్ రెడ్డి.హాజరు అయ్యి రక్తదానం కూడా చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన వారు జి.మన్మథ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చౌటుప్పల్ ఎస్ఐలు కే యాదగిరి,సిహెచ్ రమేష్,అజయ్ భార్గవ్, ఉపేందర్ రెడ్డి,కృష్ణ మాల్, నర్సిరెడ్డి,పోలీసు సిబ్బంది ఏఎస్ఐ లు,హెడ్ కానిస్టేబుల్ లు,కానిస్టేబుల్ లు తదితరులు మరియు చౌటుప్పల్ ప్రజలు, యువకులు,విద్యార్థులు దాదాపుగా రెండు,మూడు వందల మంది రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో పాల్గొని బాధ్యతగా భావించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి చౌటుప్పల్ పోలీస్ శాఖ వారి తరపున జి. మన్మథ కుమార్,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చౌటుప్పల్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘన సన్మానం సిద్దు రాథోడ్ కి

-మధ్యప్రదేశ్లో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ టీం కి ఎంపిక- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 ( ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లాసాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల వీరాపురం లో ఇంటర్ ద్వితీయ సంవ త్సరం చదువు తున్న రాత్లావత్ సిద్దు రాథోడ్ మధ్యప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ టీం కి ఎంపిక కావడం జరిగింది అని ప్రిన్సిపాల్ కె. రాజు హర్షం వ్యక్తం చేసారు . మహబూబ్నగర్ జిల్లా లో రాజాపూర్ మండలం లో పల్లు గుట్ట తం డా గ్రామానికి చెందిన అంబర్ సింగ్ మరి యు సరోజ యొక్క కుమారుడు రాత్లావ త్ సిద్దు. జాతీయ స్థాయి కి ఎంపిక అయి నా సిద్దు ని ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతి విద్యార్థి సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ కల్పించే అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అన్నారు. సిద్దు ఒక మారుమూల తండా అని,చాలా కష్టపడి జాతీయ స్థాయి కి ఏదిగారని ప్రిన్సిపాల్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కె.రాజు ఉపాధ్యాయులు రామ్మూర్తి, కళ్యాణి, జ్యోతిలక్ష్మి, ప్రేమ్ కుమార్, భీమేష్, మసూద్, సూర్యనా రాయణ, అయ్యలస్వామి, నాగరా జు,రంగస్వామి అశోక్,ఆంజనేయులు మరియు వ్యాయమ ఉపాధ్యాయుడు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మంత్రివర్యులు పొంగులేటి జన్మదిన వేడుకలు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ /28అంబరాన్నంటేలా టపాసులు కాల్చి,స్వీట్లు పంచి, కేక్ కట్ చేసి పార్టీ కార్యాలయంలో జన్మదిన సంబరాలుఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు బ్రెడ్ పండ్లు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన శ్రేణులు.తెలంగాణరాష్ట్ర రెవెన్యూగృహ నిర్మాణం మరియు సమాచార.శాఖామాత్యులు...అభిమాన నాయకులు.పొంగులేటి .నివాస్ రెడ్డి . జన్మదిన వేడుకలను స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన శ్రేణుల సమన్వయంతో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్ నందు పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం స్థానిక ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పాలు, పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేస్తూ పలు సామాజిక సేవాకార్యక్రమాలకు శ్రీకారంచుట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో.స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బట్టా సత్యనారాయణ, తుక్కాని మధుసూదన్ రెడ్డి, మాదినేని రాంబాబు, పూసా అనిల్ కుమార్, లంకమల్ల కొండలరావు, బేతం రామకృష్ణ, ఆవుల రవి, తూము వీరరాఘవులు, బానోతు సదర్లాల్, సింగం శ్రీధర్ , బరాజు సంపత్, చెంచల రాము, వేల్పుల నారాయణ, వంకా సత్యనారాయణ, బచ్చు వెంకటరమణ, కొమరం భాస్కర్, సోడే వెంకటేశ్వర్లు, మేకల అంజిబాబు, మచ్చా నరసింహ రావు, వేముల విజయ్, గొల్లపల్లి నరేష్, కమ్మాల లింగయ్య, కోలా శశికాంత్, చింతా రవి, బూతం వెంకన్న, కమ్మాల వెంకన్న, చిన్న వెంకన్న, ఆవుల వెంకటేశ్వర్లు, బారి ఉప్పలయ్య, షారుక్ పాషా, మురికిపూడి వెంకటేశ్వర్లు, తదితర మాజీ ప్రజాప్రతినిధులు, పలుగ్రామాలమాజీ సర్పంచ్'లు, యువజన కాంగ్రెస్నాయకులు, ఎస్సీ. ఎస్టి.. బిసి. మైనారిటీసంఘాలప్రతినిధులు, పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.అశ్వాపురం మండలం పరిధిలోని మల్లెలమడుగు అంబేద్కర్ సెంటర్.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలుతినిపించుకుంటూ ఒకరికొకరు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల నాయకులు తూము పెద్ద రాఘవులు బేతం రామకృష్ణ ఆవుల రవి చామకూరి వెంకన్న వచ్చు వెంకటరమణ మచ్చ నరసింహారావు. సింగం శ్రీధర్ పద్దం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు:

(1998 - 99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మిత్రుని కుటుంబానికి తోడ్పాటు). (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్యమర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన ఈద అంజయ్య పది రోజుల కిందట అనారోగ్య సమస్యతో మృతి చెందాడు. వృత్తి రీత్యా ప్రైవేట్ పాఠశాలలు టీచరుగా పాఠాలు బోధిస్తూ జీవనం కొనసాగించేవాడు.ఇతనికి భార్య , ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో తన వైద్యానికై ఉన్న డబ్బు అంతా ఖర్చు చేసి నిస్సహాయ స్థితిలో అతని కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. అంజయ్య తోపాటు పదవ తరగతి చదువుకున్న 1998, 99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 50 వేల రూపాయల సహాయాన్ని అతని కుటుంబ సభ్యులకు మంగళవారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గునుగంటి యాదయ్య గౌడ్,, చంద్రశేఖర్ రెడ్డి,, ఈద కృష్ణ,, కొడిచెర్ల రవి,, పిట్టల ప్రభాకర్,, సాయి కుమార్,, ఇష్యునాయక్,, నీల మహేష్,, వెంకటయ్య,, జగన్,, జంగయ్య,, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కొంతమంది కొన్ని సమస్యలను తెలియజేసారు. సానుకూలంగా స్పందించిన శంభిపూర్ కృష్ణ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



# సాదుల్లా నగర్ గ్రామ ప్రధాన రహదారి గుంతల ను పూడిపించిన:

గ్రామ యువకులు..ప్రజాగొంతుక//హత్నూర//అక్టోబర్28// హత్నూర మండలం లోని సాదుల్లా నగర్ గ్రామ పంచాయతీ ప్రధాన రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికుల రాక పోకలకు ఇబ్బంది కారంగా మారింది.గుంతల మయంగా మారిన రోడ్డు దుస్తితిని చూసి చలించిపోయిన గ్రామ యువకులు బాన్సువాడ శ్రీ కాంత్ గౌడ్,చెక్కల ఆంజనేయులు, గుడి కాడి లక్ష్మణ్ లు కలసి ఎన్ సి ఎల్ పరిశ్రమ నుండి సాదుల్లా నగర్ గ్రామ పంచాయతీ వరకు,అదేవిధంగా మల్లన్న గుడి వరకు ట్రాక్టర్లతో మొరం పోయించి గుంతలను పూడ్చారు.మంచి ఆలోచన తో ముందుకు వచ్చి రహదారి పై ఉన్న గుంతలను మొరం పోయించి రోడ్డు ను తాత్కాలికంగా మరమత్తులు చేయించి మానవత్వాన్ని చాటుకున్న గ్రామానికి చెందిన బి. శ్రీ కాంత్ గౌడ్, ఆంజనేయులు , లక్ష్మణ్ లను గ్రామ ప్రజలు అభినందించారు



# ప్రభుత్వ భూమి కబ్జా చేశారని ఆరోపణ

వలిగొండ అక్టోబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లిలోప్రభుత్వ భూమి స్మశాన వాటిక కు సంబంధించిన భూమిని అరూరు గ్రామానికి చెందిన కబ్జా చేశారంటూ జంగారెడ్డిపల్లి గ్రామస్తులు పిశాటి అంజిరెడ్డి శివరాత్రి శ్రీనివాస్ శివరాత్రి వెంకటేశం ఆలకుంట్ల అంజయ్య ఆలకుంట్ల వెంకటేశం శివరాత్రి నాగరాజు శివరాత్రి నరసింహ సిద్దయ్య తదితరులు ఆరోపించారు అధికారులు విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు ఆరోపణల్లో వాస్తవం లేదువాకిటి అనంతరెడ్డి వివరణ వాకిటి అనంతరెడ్డి వివరణ ఇస్తూ. జంగారెడ్డిపల్లి గ్రామస్తులు ఆరోపించినట్లుగా తాను ఎలాంటి ఇంచు భూమి కూడా కబ్జా చేయలేదని డిఐ మండల్ సర్వేయర్ సర్వే చేసిన ప్రకారమే తాను ఉన్నానని ఆరోపణ చేసిన దానిలో వాస్తవం లేదని అనంతరెడ్డి అన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం29 అక్టోబర్2025

# తన్నీరు సత్యనారాయణ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళు

## లర్పించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక నాయకులు, మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు, తన్నీరు హరీష్ రావు తండ్రిగారైన శ్రీ తన్నీరు సత్యనారాయణ అకాల మరణం తనను తీవ్రంగా కలిసి వేసిందని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎవరికి ఏ ఆపద ఉన్న ఉన్నతమైన విలువల గలిగిన వ్యక్తిగా సత్యనారాయణ సహాయం చేసుకుంటూ మానవతా దృక్పథం తోటి మహోన్నతమైన జీవితం గడిపారని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,తన్నీరు హరీష్ రావు కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.తన్నీరు సత్యనారాయణ పార్థివద్రేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం హరీష్ రావు ను హత్తుకొని ధైర్యం చెప్పారు.

# మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి

## మూర్తి పట్ల సంతాపం తెలిపిన గోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి సంతాపం తెలిపారు సత్యనారాయణ మృతి బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు



# వలిగొండలో పోలీసు సంస్కరణ దినోత్సవం

వలిగొండ అక్టోబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి.వలిగొండ మండల కేంద్రంలో పోలీసు సంస్కరణ దినోత్సవం సందర్భంగా వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తొర్రూరు రోడ్డు నుండి లోతుకుంట రోడ్డు వరకు ప్రజలతో కలిసి 2కె రనూలో పాల్గొన్నారు




# ప్రజల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ప్రజా గొంతుక అక్టోబర్ 28 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రదినితి ములకలపల్లి:పాత గంగారం వాగు ఒడ్డు గుంపు గ్రామనికి సీసీ రోడ్డు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళ వారం మండల పరిధిలోని పాత గంగారం గ్రామంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై సిపిఎం బృందం సందర్శించి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పాత గంగారం వాగుడ్డుగంపు వలస ఆదివాసి గ్రామ ప్రజలకు సీసీ రోడ్డు లేక స్థానిక గిరిజనులు వైద్యం నిమిత్తం ఆస్పత్రికి వెళ్ళాల్సి వస్తే జోలే కట్టుకొని రహదారి వరకు ఎత్తుకు రావాల్సి దుస్థితి దాపురించిందని అన్నారు.సరైన రహదారి లేక వైద్యం అందక గ్రామస్తులు అనేక మంది మరణించారని,వాగు ఒడ్డు గుంపు గ్రామనికి వెంటనే రహదారి కల్పించాలని డిమాండ్ చేశారు.కాలినడకన రహదారి బురద మాయం గా మారి గ్రామస్తులు ఆసుపత్రి,పాఠశాల కు విద్యార్థుల వెళ్ళాల్సిన పరిస్థితి లేదని గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వర్షం వస్తే బయట కాలు పెడితే జారి కింద పడి గ్రామస్తులు ఆసుపత్రుల పాలు అవుతున్నారని తెలిపారు.వలస ఆదివాసీ ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నిమ్మల మధు,వర్షా శ్రీరాములు,వంజం రాజు,పోడియం దినేష్?,మడకం మహేష్,లక్ష్మణ్,దేవి,పోడియం కిషోర్,రాకేష్,మడివి బండయ్య,తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరిబాపాఠశాలనుసందర్శించిన అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు

వలిగొండ అక్టోబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో కస్తూరిబా పాఠశాలను మంగళవారం అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు సందర్శించారు పాఠశాల ప్రిన్సిపల్ దుర్గా ను పాఠశాల రికార్డులను అడిగి పరిశీలించారు అలాగే ఆదర్శ పాఠశాలను సందర్శించారు విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ కృత్రిక ఎంపీడీవో జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్ష లు.. మీరు ఇంకా మరెన్నో సంతోషక రమైన జన్మదిన వేడుకలు జరుపుకో వాలని సరితతిరుపతయ్యజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ మనసారా ఆ భగవంతుని కోరారు.

జోగులాంబ గద్వాల జిల్లా అక్టోబర్ 28 (ప్రజా గొంతుక ):

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు

## న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:28 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం కోట మైసమ్మ , సుమంగళి ఫంక్షన్ హాల్నిడమనూరు మండలం,తుమ్మడం గ్రామ వాస్తవ్యులు.బొడ్డు వెంకన్న యాదవ్ - మణి యొక్క పుత్రిక చి"పావని ,పుత్రుడు చి"జస్వంత్ యాదవ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన. హైకోర్టు న్యాయవాది, ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ వారితో పాటు తుమ్మడం మాజీ ఉప సర్పంచ్ సలికంటి వెంకటేశ్వర్లు, మాజీ వార్డు మెంబర్స్ గంగుల శ్రీను యాదవ్, రావుల వెంకన్న యాదవ్, బిసి సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, సర్వేయర్ వెంకటేశ్వర్లు యాదవ్, బత్తుల మహేష్, గంగుల రాముడు, గంగుల మధు, కుర్ర రాజు, రావుల రాము యాదవ్, శేఖర్ గౌడ్, మోకారాల అనిల్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు

# సారు మా ఊరు బ్రిడ్జిని పట్టించుకోండి....

కొరివేనిగూడెం నుండి చుట్టూ తిరిగి పేరూరు వెళ్ళాల్సిన పరిస్తితి..... ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్గొండ జిల్లా :అక్టోబర్: 28నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం



అనుముల మండలం పేరూరు, సోమ సముద్రం చెరువు వద్ద ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి భారీ వర్షాలు,వరద నీటి కారణంగా ఈ నెల 9న కూలిపోయింది. దీంతో హాలియా నుంచి పేరూరు, చిలకాపురం, కొరివేణి గూడెం, వీర్లగడ్డ తండా, పుల్లా రెడ్డి గూడెం గ్రామాలకు 15 రోజులుగా రాక పోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపా ధ్యాయులు, వివిధ పనుల నిమిత్తం ప్రజలు హాలియా మండల కేంద్రానికి రావాలంటే తెగిపోయిన బ్రిడ్జిని చెరువు అలుగు నీటిలోంచి నడిచి రావాల్సిన దుస్థితి నెలకొంది. అలుగు దాటుతున్న ఓ వ్యక్తి నీటిఉధృతిలో కొట్టు కుపోగా స్థానికులు అతడిని కాపాడారు. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఈ నెల 10న సంఘటన స్థలాన్ని పరిశీలించారు. తా త్కాలిక వంతెనకు తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కలెక్టర్ కు సూచించారు. కానీ ఇప్పటి వరకు తాత్కాలిక మర్మతులు చేపట్ట లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా

–ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్ అన్నారుజోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల ఈవీఎం గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ తనిఖీ నిర్వహిం చారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలిం చారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ఎన్నికల విభాగం సూపరింటెం డెంట్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నియంత్రణ కు ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేయం ప్రతాప్కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ మెయిన్ రోడ్ పాత గ్రీన్ హోటల్ భవనం నుండి ఎల్లమ్మ గుడి సహారా హోటల్ మీదుగా అంబేద్కర్ నగర్ వైపు వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్ జామై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని సుమారు రెండు లక్షల మంది ప్రజలు రోజు ఇటువైపు నుండి ప్రయాణిస్తుంటారని, ఈ యొక్క ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని,అంబులెన్స్ కూడా ఇటునుంచి పోలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. ఈ ఒక్క రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మరొక రోడ్డును ఏర్పాటు చేయాల్సిన ఆవశక్యత ఎంతైనా ఉందని కావున వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ ను మున్సిపల్ ఆఫీసులో కలిసి విజ్ఞప్తి చేసినరంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేయం ప్రతాప్ గౌడ్.విమానపురి కాలనీలో సెల్ టవర్ ఏర్పాటను నిలిపివేయాలని కాలనీవాసులు ఆయన వెంటనే స్పందించి వారితో కలిసి కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ను మున్సిపల్ ఆఫీసులో కలిసి పరిస్థితిని వివరించారు.కాలనీ వాసులు సెల్ టవర్ వల్ల తమ ఆరోగ్యాలు పాడవుతాయని తెలుపుతున్నారన్నారు. సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తున్న భవనానికి ఫైర్ ఎన్.ఓ.సి. గాని,అక్యూపేన్సీ గాని లేదన్నారు. కాలనీవాసులతో చర్చించకుండా వారి అంగీకారం తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని ప్రతాప్ కోరారు. ఈ కార్యక్రమంలో విమాన పురి కాలనీ సంక్షేమ కాలనీ వాసులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు

–పేద వృద్ధుడికి దుస్తుల పంపిణీ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని వడ్డే వీధికి చెందిన 60 ఏళ్ల వడ్డే వెంకటన్న (మేస్త్రీ)కి షుగర్ వ్యాధి కారణంగా కాలు తీసివేయబడింది. దీంతో వెంకటన్న ప్రస్తుతం ఎటువంటి పని చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు వెంటనే స్పందించారు.మానవతా దృక్పథంతో వెంకటన్నను కలిసి, ఆయనకు రెండు జతల బట్టలను అందించారు. గతంలో మేస్త్రీగా పనిచేసి, ప్రస్తుతం నిస్సత్తువతో ఉన్న వృద్ధుడికి ఎస్ఐ చూపిన దాతృత్వంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్ర మంలో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడుతో పాటు సిబ్బంది రమేష్, 27వ వార్డు కృష్ణ పాల్గొన్నారు.

బుధవారం29 అక్టోబర్2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది.డాక్టర్ మనీష్ రెడ్డి విద్యార్థులకు రోజు పాటించే కొన్ని ఆరోగ్య విషయాలను తెలియజేయడం జరిగింది.విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు అనుసరించాల్సిన కొన్ని ముఖ్యమైన అంశాలు,సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ శారీరక వ్యాయామం చేయాలి.మానసిక శాంతి,ధ్యానం పాటించాలి.సానుకూల దృక్పథంతో జీవించాలి.ముఖ్యమైన వాక్యాలు"ఆరోగ్యమే మహాభాగ్యం" అనేది మన జీవితంలో చాలా ముఖ్యమైన సూత్రం.రోగాల్లేకుండానే కాకుండా, చుట్టుపక్కా పరిస్థితుల్లో హాయిగా, ఆత్మవిశ్వాసంతో జీవించటం ఆరోగ్యమే. అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్,ఉపాధ్యాయులు శ్రీనివాసులు,దస్తయ్య,ఆరోగ్య సిబ్బంది నరేందర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అరుణాచల గిరి ప్రదర్శనకు ఆర్టిసి బస్సులలో సురక్షిత ప్రయాణం చేయండి

కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలు దర్శించుటకు ఆర్టిసి బస్సులను భక్తులు సద్వినియోగం చేసుకోవాలి. పరిగి డిపో మేనేజర్ కె. కృష్ణమూర్తి.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్:



అరుణాచల గిరి ప్రదర్శన"చేయాలనుకునే భక్తులు మన పరిగి డిపో నుండి నవంబర్ 05.11.2025 బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన ప్రసిద్ధ,పవిత్ర అరుణాచలం పుణ్యక్షేత్రంలో "గిరి ప్రదర్శన"చేయాలనుకునే మన పరిగి మరియు వికారాబాద్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిగి డిపో వారు ఒక ప్రత్యేక,అధునాతన సూపర్ లగ్జరీ బస్సు నడపాలని నిర్ణయించారని డిపో మేనేజరు కృష్ణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నవంబర్ 03.11.2025 సోమవారం సాయంత్రం 8 గంటలకు పరిగి నుండి బయలుదేరి తేదీ 04.11.2025 న ఆంధ్ర ప్రదేశ్ లోని కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దర్శనం,వేలూరు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి(గోల్డెన్ టెంపుల్)దర్శనం అనంతరం 05.11.2025 న అరుణాచలం గిరి ప్రదక్షణ,దర్శనం పూర్తయిన తర్వాత 06.11.2025 రోజున తిరుగు ప్రయాణంలో శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం దర్శనం చేసుకొని 06.11.2025 సాయంత్రం 3.00 గంటలకు పరిగి చేరుకుంటుందని సూచించారు. టిక్కెట్ ధర ఒక్కొక్కరికి పెద్దలకు 3600/- ,పిల్లలకు 2000/- రూపాయలు రిజర్వేషన్ ఛార్జ్ లు ఆధానంగా చెల్లించి టికెట్ బుక్ చేసుకోవాలని అన్నారు.అడ్వాన్స్ బుకింగ్,మరిన్ని వివరాలకు ఈ క్రింది చరవాణి 9490215648,9440313917,7569065644నంబర్లు సంప్రదించగలరని పేర్కొన్నారు.కావున భక్తులందరూ ఈ పవిత్రమైన ఈ కార్తీక పౌర్ణమి రోజున అరుణాచలేశ్వరుడిని దర్శించి సకల సుఖాలు పొందవలసిందిగా మనస్ఫూర్తిగా కోరినారు.




## స్పందించని నాయకులు, మౌనంగా అధికారులు

– పోతరాజు విగ్రహం పునఃప్రతిష్ఠ కోసం ప్రజల విజ్ఞప్తి ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పొత్కపల్లి గ్రామ ప్రజల ఆవేదన స్పష్టంగా వ్యక్తమవుతోంది. గ్రామంలోని పోచమ్మగుడిలో ఉన్న పోతరాజు విగ్రహం ఎనిమిది నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో ధ్వంసమై అప్పటి నుండి పునఃప్రతిష్ఠకు నోచుకోలేదు. ఈ ఘటనపై గ్రామస్తులు పలుమార్లు సంబంధిత నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోతరాజు విగ్రహం ఆలయం ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా గ్రామానికి ఎంతో ప్రాధాన్యమైన స్థలం. అయినప్పటికీ నాయకులు స్పందించకపోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో కాంపౌండ్ లేకపోవడంతో కుక్కలు, పందులు, పశువులు చుట్టుపక్కల తిరుగుతూ అపరిశుభ్ర పరిస్థితులు నెలకొల్పుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ పరిరక్షణ లోపం కారణంగా దేవస్థానం పాతకనిపిస్తోందని ప్రజలు తెలిపారు.భక్తులు మాట్లాడుతూ, గుడి అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, ముఖ్యంగా పోతరాజు విగ్రహ పునఃప్రతిష్ఠ వంటి అంశాలను తక్షణం పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులను కోరారు. గ్రామ పెద్దలు, కుల సంఘ నాయకులు, యువకులు ఈ విషయం మీద గ్రామస్తులతో సమావేశమై ఆలయ పునరుద్ధరణ నిమిత్తం మద్దతు తెలుపుతున్నారు. ప్రతీ భక్తుడు తమ వంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.గ్రామ ప్రజల ఆకాంక్ష ఒకటే పోతరాజు విగ్రహం తిరిగి ప్రతిష్ఠాపింపబడి గ్రామ ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రేరణగా నిలవాలని. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సాంస్కృతిక స్థలానికి రక్షణ కల్పించి సరైన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కస్తూర్బా పాఠశాలలో మెగా వైద్య శిబిరం




వలిగొండ అక్టో,బర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో కస్తూరిబా పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం గురించి వైద్యాధికారి ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పలుసూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ ఎస్ అనురాధ ఎం ఎల్ హెచ్ పి సింజ్జుఏఎన్ఎం శోభారాణి ఏఎన్ఎం సంధ్యారాణి ఆశా వర్కర్స్ అరుణ అలివేలు తదితరులు పాల్గొన్నారు

## -పాగుంట వెంకన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని



కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.. జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం పరిధిలోని శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మంగళ వారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఆలయ సిబ్బంది, అర్చకు లు సరితమ్మ కు ఆలయ మర్యాద లతో పూర్ణకుంభంతోస్వాగతం పలికారు.అనంతరం సరితమ్మ మాట్లాడు తూ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ, రైతులకు మంచి జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా,తాలుకా, పట్టణ,అయా మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా పరిగి ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు,పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర,ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి,ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను వివరించారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి,హైదరాబాద్ అభివృద్ధికి బలం చేకూర్చాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



## ఘనంగా పేదల పెన్నిధి మంత్రి" శ్రీనన్న" జన్మదిన వేడుకలు

మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోపస్/28ఆధ్వర్యంలో.. :అశ్వాపురం ..తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం నాడు సీతారాంపురం లో గల వృద్ధాశ్రమం లో మరియు జగ్గారం ఆరిష్మా రోష్ని వృద్ధాశ్రమం లో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు పాలు మరియు పండ్లు, బ్రేడ్ మిఠాయిలు పంపిణి చేసారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ షరీఫ్ ఉద్దీన్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు %ంఎ% ఖదీర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యక్కటి పున్నరెడ్డి, మాజీ గొల్లగూడెం సర్పంచ్ పొడియం అనిల్ కుమార్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబెర్స్ లంకమల్ల కొండలరావు, జానపాటి నాగేశ్వరావు, సంతపురి సతీష్ కుమార్,త్రిపురారి నెహ్రూ మరియు తదితరులు పాల్గొన్నారు

## కవిత్వానికి నిలువెత్తు రూపం పెద్దిరెడ్డి గణేష్

గానగాత్రం కవిత్వం ద్వితీయ ముద్రణ పునః ఆవిష్కరణలోతెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత బైరెడ్డి కృష్ణారెడ్డిప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 28)సూర్యాపేట: నా



ఊరు నా మట్టి తనను కవిగా తయారుచేసిందనిశ్వాస నా మట్టి వాసన అని కవిత్వానికి నిలువెత్తు రూపం పెద్దిరెడ్డి గణేష్ అని తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత బైరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ సెమినార్ హాల్లో సభాధ్యక్షులు మీలా మహదేవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మన వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం రాత్రి సకల బంధాల జీవనమాధుర్యం గానగాత్రం కవిత్వం ద్వితీయ ముద్రణ పునః12 ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పెద్దిరెడ్డి గణేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. కవిత్వాన్ని ఇచ్చింది ఊరని, నా ఊర్కు నా మట్టికి పురస్కారాన్ని అంకితం చేస్తున్నానని తెలిపారు. 12 సంవత్సరాల తర్వాత గాన గాత్రం పునః ఆవిష్కరణ అవసరం అనిపించిందని దీనిలో తాజాగా ఉండే కవితలు నేటి సమాజాన్ని మేల్కొల్పడానికి చైతన్య పరచడానికి, ఎంతో ఉపకరిస్తుందని పండితులకు కవిప్రియులకు చేరువయ్యేది గానగాత్రమనితెలిపారు. కవి హృదయాన్ని ఆవిష్కరించగల వ్యక్తి వివాదరహితుడు అందమైన కవిత్వం, కవిత్వానికి నిలువెత్తు రూపం, సామాన్యుడి పక్షం పెద్దిరెడ్డి గణేష్ కే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా మనవికాస వేదిక అధ్యక్షులు, పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ నాన్న ఎందుకో వెనకబడ్డాడు రచయిత ప్రకాష్ నాయుడు రచించిన కవిత ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ద్వారా ఆదరణ పొందటం గొప్ప శుభ పరిణామమని అన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కవులు, కళాభిమానులు, మేధావులు హాజరు కావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత ప్రకాష్ నాయుడు,పెరుమాళ్ల ఆనంద్, వేముల వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి రాజా, గండూరి శంకర్, తోట శ్యామ్, కక్కిరేణి చంద్రశేఖర్, అప్పం శ్రీనివాసరావు,బోనగిరి భాస్కర్, ఏపూరి శ్రవణ్ కుమార్,బొలిశెట్టి మధు, జీవి, చిట్టిపాక వీరయ్య, గెల్లి అంజలి ప్రసాద్, కవితా ప్రియులు, సుధా బ్యాంక్ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ యాప్ తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి:

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు బండ శ్రీశైలం. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):చండూర్ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన కాపాస్ కిసాన్ యాప్ తో




సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలంటే కేంద్రం కాపాస్ యాప్ లో రైతుపంట తదితర వివరాలు నమోదు చేయని పక్షంలో కొనుగోలు కేంద్రాలలో పత్తిని కొనుగోలు చేయమని నిబంధన సరైనది కాదన్నారు. యాప్ పై అవగాహన లేని రైతులు ఎలా నమోదు చేసుకుంటారని ప్రశ్నించారు. యాప్ నమోదు నిబంధనతో సంబంధం లేకుండా వ్యవసాయ అధికారి చే టోకన్ ద్వారా పత్తి కొనుగోలు చేసే విధంగా సీసీఐ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఆకౌంటులో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో ఇప్పటికే పత్తి పంట తెగుళ్ల బారినపడి రైతులు నష్టపోయి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెగుళ్లతో పత్తి రంగు మారిందన్న సాకుతో ప్రవేటు వ్యాపారులు రైతాంగాన్ని దగా చేస్తారని, సిసిఐ అధికారులు రంగు మారిన పత్తికి సైతం కనీస మద్దతు ధర చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్, మోగుదాల వెంకటేశం, సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు టి.యాదయ్య , రైతు సంఘం కె. నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



ఏ డి ఏ ఎస్.విజయ్ చంద్ర ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ప్రస్తుతం తీసే పత్తి కొనుగోలు జరుగుతున్న విషయం విదితమే.ఈ సందర్భంగా మధిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ్ చంద్ర మాట్లాడుతూ సీసీఐ కేంద్రాలను రైతులందరూ కూడా వినియోగించుకోవాలని కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని వస్తున్న సమయంలో ఖచ్చితమైన 8 నుండి 12 తేమ శాతం ఉన్నపత్తిని మాత్రమే రైతు సోదరులు సీసీఐ కేంద్రానికి తీసుకొని రాగలరని తెలియజేశారు. అదేవిధంగా ఏ డి ఏ మాట్లాడుతూ ప్రస్తుతం అధిక వర్షాలు కురిసే పరిస్థితులు నెలకొన్నందున రైతు సోదరులందరూ కూడా పత్తిని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలు పాటించి అధిక మద్దతు ధర పొందాలని రైతు సోదరులకు తెలియజేశారు. కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని వస్తున్న రైతు సోదరులు ముందుగానే కపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ బుక్ అనేది కచ్చితంగా చేసుకోవాలని అదేవిధంగా మధిర డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా పంట నమోదు చేయబడిన రైతుల వివరాలను గ్రామపంచాయతీ ఆఫీసుల్లో పొందుపరచడం జరిగింది వాటిల్లో ఏమైనా ఫోన్ నెంబర్ తేడాలు రైతులు గమనించిన ఎడల సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ని కలిసి సరి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.సాయి దీక్షిత్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం29 అక్టోబర్2025

# ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం




బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 28) : హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శాసనసభ ఎన్నికల సమయంలో మోసపూరితమైన గ్యారంటీలు ఎన్నికల హామీలను రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపుగా రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయకపోవడంతో విఫలమైందని తెలిపుతూ మండల కేంద్రంలోని చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయానికి బిజెపి శ్రేణులతో ర్యాలీగా వెళ్లి మండల తాసిల్దారు కు మెమోరండం ఇవ్వడం జరిగిందని రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి ఇరువురు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలతోపాటు 420 దొంగ హామీలను నెరవేరుస్తానని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీని అమలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మోసపూరితమైన హామీలను నమ్మి విశ్వాసంతో ఆ పార్టీకి ఓటు వేసిన ప్రజలను మోసగించిందని కాంగ్రెస్ పార్టీ రైతులను, మహిళలను, వృద్ధులను, నిరుద్యోగులను ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాల ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని కాంగ్రెస్ పరిపాలన ఇదే విధంగా కొనసాగితే రానున్న రోజులలో ప్రజలు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని అదేవిధంగా బిజెపి పార్టీ ప్రజల మద్దతుతో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రతి గ్రామం ప్రతి వాడలో ఎత్తి చూపెడతామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ జిల్లా నాయకులు బాసని విద్యాసాగర్, వనం దేవరాజ్, కోడెపాక సంజీవరావు, మాజీ మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి లడే శివ, ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, మామిడి విజయ్ మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి,భూత్ అధ్యక్షులు మునుకుంట్ల చంద్రమౌళి, పున్నం సాంబయ్య, కన్నెబోయిన రమేష్, మంద మధు, చెక్క దినేష్, ఎర్ర తిరుపతిరెడ్డి,గొలుసు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో ప్రజలకు లాభం లేదు



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత షాద్‌నగర్ లో కవితకు ఘన స్వాగతం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటన కార్యక్రమం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:) తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జాగృతి జనంబాట' కార్యక్రమంలో పాల్గొనేందుకు మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ సందర్శించడానికి వెళ్తున్న సందర్భంలో బెంగుళూరు హైదరాబాద్ జాతీయ రహదారి షాద్‌నగర్ వద్ద రంగారెడ్డి జిల్లా జాగృతి నియోజకవర్గ ఇంచార్జ్ చీమల రమేశ్ కురుమ, ఆద్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోళ శ్రీనివాస్,మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తపా తదితలతో కలిసి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేఖర్లు అడిగిన ప్రశ్నలకు జవాబుగా తెలంగాణలో జరుగుతున్న జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల గెలుపు ఓటముల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమిలేదన్నారు. జాగృతి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఈ యాత్రను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కేవలం ఉచిత బస్సులు మాత్రమే ఇచ్చి మిగతా ముఖ్యమైన హామీలు పింఛన్లు ఇండ్లు తదితర అంశాల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కవిత విమర్శించారు. ప్రజలను మేల్కొల్పి వారిలో చైతన్యం తెచ్చే విధంగా తన పర్యటనలు కొనసాగుతాయని ఆమె సందర్భంగా తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు సంబంధించి జరుగుతున్న నిర్లక్ష్యం పై నిలదీసేందుకు తమ పోరాటాలు కొనసాగుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యధర్శి రాం కోటీ, రాష్ట్ర యంబిసి అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ, అందుగుల సత్యనారాయణ,ఉదయ బాను షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు మహేష్, కేశంపేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య,కొత్తూరు కుమార్ మండల అధ్యక్షుడు వీరయ్య, చౌదర్ పల్లి మండల అధ్యక్షుడు అంజీ కురమ , పరూక్ నగర్ మండల అధ్యక్షుడు మల్లేశ్,నరేందర్ గోపు వర్ష జాగృతి శ్రేణులు, మహిళలు మంగళ హారతులతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగ రెడ్డి ఘన స్వాగతం పలికారు..

# మత్స్య సహకార సంఘాలు తస్మాత్ జాగ్రత్త



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మత్స్య సహకార సంఘాలకు ప్రతి సంవత్సరం వాన కాలంలో చేప విత్తనాలను నీరు వున్న సొసైటీ చెరువులకు పంపిణీ చేయడం జరుగుతుంది.కాని100 ఎంఎం సైజు ఉన్న చేప పిల్లలు సప్లై చేయాల్సి ఉన్నది.అంటే దాదాపు చేప పిల్ల సైజు 4 ఇంచులు ఉండాలి.కానీ రెండించులు కూడా లేని చేప పిల్లలను సప్లై చేస్తున్నారని నాసిరకం చేప పిల్లలను చెరువులలో వదులుతున్నారని మత్స్య సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్నిమత్స్య సంఘాల వారికి 80-100 ఎంఎం అంటే చేప పిల్ల ఎన్ని ఇంచులు ఉంటుందో కూడా వారికి తెలియదని దీనిని ఆసరా చేసుకొని టెండర్ దారులు నాసిరకం చేప పిల్లలను సప్లై చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఈ అక్రమంలో ముఖ్యంగా టెండర్దారులదే మోసం అని చెప్పడానికి లేదని దీనిలో ప్రముఖ పాత్ర వహిస్తున్నది జిల్లాల మత్స్యశాఖ అధికారులని వారు టెండర్దారుల వైపు అనుకూలంగా ఉండి నాసిరకం చేప పిల్లల పంపిణీకి పూర్తిగా సహకరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.టెండర్ దారుడు చేప పిల్లలు సప్లై కోసం లారీలలో చేప పిల్లలు తీసుకు వచ్చినప్పుడు ఆ పిల్లల యొక్క నాణ్యతా ప్రమాణాలను మరియు ఆ చేప పిల్లల యొక్క సైజును తనిఖీ చేయాల్సిన బాధ్యత ముఖ్యంగా జిల్లా మత్స్యశాఖ అధికారి పైన ఉంటుంది.కానీ అధికారులు వీటిని పట్టించుకోకుండా దాదాపుగా 4 ఇంచుల సైజు చేప పిల్లల సప్లై చేయాల్సిన చోట పట్టుమని రెండించులు లేని చేప పిల్లలను కూడా సప్లై చేయడానికి అనుమతిస్తున్నారని ఇది పూర్తిగా మత్స్య శాఖ అధికారుల లోపమని మత్స్య సంఘాల వారు ఆరోపిస్తున్నారు.చేప విత్తనాలను పంపిణీ చేసే టెండర్ల విధానాన్ని పూర్తిగా రెద్దు చేయాలని,ప్రభుత్వమే నేరుగా మత్స్య సహకార సంఘాల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జన చేయాలని మత్స్య సంఘాల సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సంఘాలకు నేరుగా డబ్బులు చెల్లించినట్లు అయితే సంఘాల వారు మంచి రకం చేప విత్తనాలను కొనుగోలు చేసి వాటి ద్వారా సంఘాలకు కొంత మేలుజరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయ పడ్డారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధానాన్ని అమలు చేయాలని మత్స్య సంఘాల వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## హరీష్ రావు తండ్రి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సునితారెడ్డి

ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్ 28// తెలంగాణా రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కు పితృవియోగం కలిగింది.హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు.హైదరాబాద్ లోని మాదాపూర్ క్రిన్స్ విల్లాస్ లొ ఆయన తండ్రి సత్యనారాయణ రావు భౌతిక కాయానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ధైర్యం చెప్పారు. ఆమె వెంట తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రతినిధులు ఉన్నారు. ఈ సమయంలో హరీష్ రావు కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆమె ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆమె తెలిపారు.



## ఎంపీ వద్దిరాజు దివంగత సత్యనారాయణ అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసారు

ప్రజాగొంతుక/ హైదరాబాద్ /అక్టోబర్ /28 బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి దివంగత తన్నీరు సత్యనారాయణ అంతిమయాత్రలో పాల్గొని పార్థివదేహాన్ని ఉంచిన పాడే మోసారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,వారి బంధువులతో కలిసి స్వర్గీయ సత్యనారాయణ పార్థివదేహాన్ని ఉంచిన పాడేను కొంత దూరం మోసి, అంత్యక్రియలలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



## వందేళ్ల సిపిఐ. జాతీయస్థాయి ముగింపు ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం లో ప్రజా గొంతుక న్యూస్/28 సిపిఐ జిల్లా కార్యవర్గ స,భ్యులు కమటం వెంకటేశ్వరరావు:అశ్వాపురం మండలం, మల్లెలమడుగు గ్రామంలో సోమవారం సాయంత్రం 5: గంటల నుండి ఇంటింటికి సిపిఐ ప్రచారం నిర్వహిస్తూ ఖమ్మంలో డిసెంబర్ 26న 5 లక్షల మందితో 40 దేశాల ప్రతినిధులతో భారీ శత వసంతాల ఉత్సవాల ప్రదర్శనల బహిరంగ సభకు కార్మికులు కర్షకులు బడుగు బలహీన వర్గాల ప్రజలు తరలిరండి ఆర్థిక హార్దిక సహకారం అందించండి సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు వేడుకలు గ్రామ గ్రామాన పండుగలా జరుపుకోవాలని . సిపిఐ వందేళ్ళ చరిత్రను వివరిస్తూ . ఖమ్మం కు భారీ ఎత్తున కదిలి రావాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తూ విరాళాల సేకరణ కొనసాగుతున్నది ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యవర్గ సభ్యులు కోడి వెంకన్న, కమటం వీరన్న, తులసి సతీష్, అంజమ్మ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు



## ఎస్సై ఆధ్వర్యంలో రోడ్డు ఇరువైపులాచెట్లతొలగింపు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 28) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని హనుమకొండ నుండి పరకాల వెళ్లే నేషనల్ రహదారికి మాందారి పేట నుండి గోవిందపురం క్రాస్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను ఎస్సై పరమేశ్వర్ జెసిబి సహాయంతో ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా చెట్లను తొలగించడం జరిగిందని వారు తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రహదారిలో డ్రైవ్ చేస్తున్నప్పుడు క్రాస్ ల వద్ద స్పీడ్ లిమిట్ దాటకుండా వెళ్లాలని వాహనదారులకు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# శివాలయగుడినిర్మాణమున కు విరాళాలు సేకరణ.

– దుర్గ ఎలక్ట్రిక్ షాపు యజమాని మధు కరెంటు వైరింగ్ లైటింగ్ కు సంబంధించిన సామాగ్రి విరాళం. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రమునందు గద్వాల పట్టణంలో నల్లకుంట శివాలయం గుడి పునర్మాణము రాతికటకంతో కొన సాగుతున్నది ఈ యొక్క నిర్మాణము కప్పు లెవెల్ కు వచ్చినది. ఇట్టి నిర్మాణంలో భాగంగా కరెంటు వైరింగ్ లైటింగ్ సంబంధించిన వర్కు ఇట్టి వర్క్ కు సంబంధించిన మెటీరియల్ లైటింగ్సు వైరింగ్ పైపులు మిగతా సంబంధించిన సామాగ్రి



కరెంట్ వర్క్ కు సంబంధించిన మెటీరి యల్ మొత్తము దుర్గా ఎలక్ట్రికల్స్ మధు దంపతులు విరాళంగా ఇస్తామని తెలియ జేసినారు. వారికి చిరు సత్కరించి న నల్లకుంట శివాలయ కమిటీ తరపున ఆ దంపతులకు ధన్యవాదాలు తెలియ జేశారు. గతంలో కూడా ఈ యొక్క నిర్మాణం కొరకు చందా 2 లక్షలు విరాళంగా ఇచ్చారు.గతంలో ఈ యొక్క నిర్మాణం కొరకు ఇచ్చిన మరియు. ఈరో జు శివుని దర్శనానికి కార్తీక మాసం సంద ర్భంగా దంపతులు శివుని దర్శనార్థం ఈ యొక్క నిర్మాణమును సందర్శించి ఈ యొక్క నిర్మాణానికి కావలసిన ఎలక్ట్రికల్ సంబంధించిన అన్ని మేము మా షాపు నుంచి సమకూరుస్తాము విరాళంగా అని మనస్ఫూర్తిగా సహృదయంతో ఈ యొక్క దంపతులు తెలియజేశారు. అందుకు ఆలయ కమిటీ తరపున శాలువతో సత్కరించి ఆ శివుని కృప ఈ కుటుంబానికి ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు.

# చెకుముకి సైన్స్ సంబురాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ప్రత్యక్ష ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ - 2025 గోడ పత్రికను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా గారి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జన



విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు,జనగామ జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతోజు ఉమాదేవి వివరాలు తెలియజేస్తూ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ని ఈ సంవత్సరం కూడా పాఠశాల స్థాయి,మండల,జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని,ఈ టెస్ట్ లో పాల్గొనటం వల్ల విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించవచ్చని తెలిపారు.జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలలోని 8,9,10 తరగతులు చదివే విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నాలుగు దశలలో జరుగుతుందని పాఠశాల స్థాయిలో నవంబర్ 7న,మండల స్థాయిలో నవంబర్ 21న,జిల్లా స్థాయిలో నవంబర్ 28న,రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 12,13,14 తేదీలలో మూడు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని,మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు,సైన్స్ ఉపాధ్యాయులు విజయవంతంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించాలని కోరారు.చెకుముకి ప్రశ్నపత్రాలు కావలిసిన వారు ఆయా మండలాల చెకుముకి కన్వీనర్ లను సంప్రదించాలని పేర్కొన్నారు.పూర్తి సమాచారం కోసం క్రింది మొబైల్ నెంబర్ లను 9346402030, 9989354662,9441770993 లో సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు కెయల్ మర్రెడ్డి,రసాల బాలరాజు,బండోజు శ్రీనివాస్ చారి,సానికె సత్తయ్య,గోపు శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) యాదద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల ఊర చెరువులోకి వరద నీరు భారీగా ప్రవహిస్తున్నందున చౌటుప్పల పురప్రముఖులు సందర్శించి హర్షం వ్యక్తం చేయడం జరిగింది..పసుపు కుంకుమలతో పూలు కొబ్బరికాయలతో గంగమ్మ తల్లిని ఆహ్వానించడం జరిగింది మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ ముదిరాజు అధ్యక్షులు అనుమోని గోవింద్ రాజ్ స్థానిక మాజీ కౌన్సిలర్లు కోరుగోని లింగస్వామి బాబా షరీఫ్ సందగల్ల విజయ సతీష్ బొడిగె అరుణ్ బాలకృష్ణ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా ఎస్.కె జానీ బాబు పాక చిరంజీవి వర్కల రాము గౌడ్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెద్దగొని రమేష్ గౌడ్ పస్తం గంగారం తూర్పునూరు రవి గౌడ్ మలిగే మల్లేష్ తూర్పునూరు లింగస్వామి సంధగల్ల కిరణ్ గౌడ్ మట్టపల్లి శ్రీశైలం మునుకుంట్ల అంజయ్య గోపి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం కు ఘన స్వాగతం పలికిన ఉమ్మినేని రమేష్



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండలంలోని చిరునోముల వద్ద నూతన 33/11 కెవి సబ్‌స్టేషన్కు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవనీయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి హృదయపూర్వకంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమినేని రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూఈ సబ్‌స్టేషన్ ప్రారంభంతో బోనకల్ మండలం మరియు పరిసర గ్రామాలకు అనేక కీలక ప్రయోజనాలను అందించనుంది. ఇది విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసి అభివృద్ధికి దోహదం చేస్తుందని.నిరంతరాయ విద్యుత్ సరఫరా అందే అవకాశం కలుగుతుందనిరైతులు వ్యవసాయ రంగానికి బాగా లాభపడతాయని ఉమినేని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదానం చేసిన పోలీస్ సిబ్బంది



ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (అక్టోబర్ 28) :హనుమకొండ జిల్లా పరకాల డివిజన్ లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పరకాల పోలీస్ డివిజన్ ఆధ్వర్యంలో పరకాల , ఆత్మకూర్ శాయంపేట , సీఐలు మరియు ఎస్ఐ ల తో పాటు పోలీస్ సిబ్బంది కూడా రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో పరకాల సిఐ క్రాంతి కుమార్, ఆత్మకూర్ సిఐ సంతోష్, శాయంపేట సిఐ రంజిత్ రావ్, ఎస్సైలు పరమేశ్వర్ , తిరుపతి ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం




పోలీస్ అమరవీరుల దినోత్సవ వారత్వాల సందర్భంగా రక్తదాన క్యాంప్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని.. పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో.. గురువారం ఉదయం 8 గంటలకు.. రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మరియు యూత్ సభ్యులు అందరూ ఈ యొక్క రక్తదాన క్యాంపులో పాల్గొని విజయవంతం చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్, మహేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పిలుపునివ్వడం జరిగింది

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ

ప్రజా గొంతుక కాల్వ శ్రీరాంపూర్ ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటారని గుర్తు చేస్తూ, కాల్వ శ్రీరాంపూర్ మండలకేంద్రంలో మంగళవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఉదయం 6 గంటలకు పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బేగంపేట్ ఎక్స్ రోడ్ వరకు సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో దేశభక్తిని, పోలీస్ సేవల పట్ల







గౌరవాన్ని కలిగించింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "ప్రజల భద్రత కోసం నిద్ర, ఆహారాలు మానుకొని పనిచేస్తున్న రక్షకబటుల త్యాగం అపారమైంది. సమాజ శాంతి, భద్రత కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఈ వారోత్సవాలు నిర్వహించడం పోలీస్ విభాగానికి గౌరవకరం" అని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రమశిక్షణతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ సందర్భంగా ఎసిపి కృష్ణ, ఎసిపి రమేష్, సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ వెంకటేష్, మధుకర్, రమేష్ గౌడ్, అశోక్ రెడ్డి పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం కు ఘన స్వాగతం పలికిన ఉమ్మినేని రమేష్

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండలంలోని చిరునోముల వద్ద నూతన 33/11 కెవి సబ్‌స్టేషన్కు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవనీయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి హృదయపూర్వకంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమినేని రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూఈ సబ్‌స్టేషన్ ప్రారంభంతో బోనకల్ మండలం మరియు పరిసర గ్రామాలకు అనేక కీలక ప్రయోజనాలను అందించనుంది. ఇది విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసి అభివృద్ధికి దోహదం చేస్తుందని.నిరంతరాయ విద్యుత్ సరఫరా అందే అవకాశం కలుగుతుందనిరైతులు వ్యవసాయ రంగానికి బాగా లాభపడతాయని ఉమినేని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు.



తెలిపిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 28: మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గం తాజా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ చిలుములరెడ్డి,శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్సాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద పట్లూరి మాధవరెడ్డి, గోమారం తాజా మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, సుధీర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికై ప్రత్యేక చొరవ చూపాలని మంత్రివర్యులను కోరడం జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది.



# వెంకటాపురం లో ఘనంగా

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

వెంకటాపురం అక్టోబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో, మంగళవారం ఉదయం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మరియు రెవిన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వెంకటాపురం పిఎసి చైర్మన్ మోహన్ రావు,బ్లాక్ అధ్యక్షులు శివ, వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాయి, గారు మాజీ ప్రజా ప్రతినిధి సీతా దేవి గారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాదు రమేష్ నాయుడు గార్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసిన పశు వైద్య సిబ్బంది

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 28) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పశుసంపదలో అగ్రస్థానం నిలిచిన నూర్జహాన్ పల్లి గ్రామంలో ఉన్నటువంటి పశువులకు స్థానిక పశు వైద్యాధికారి సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 150 తెల్లజాతి పశువులకు 40 నల్ల జాతి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రజ్వాల్ సంస్థ గ్రామ కార్యకర్త తరాల తిరుపతి మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేయించి మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రవి రమేష్ బాబు, సదానందం, నవయుగ సొసైటి డైరెక్టర్ అల్లే రాజీరు, శ్రీపతి రామకోటి, చెల్పూరి రామచంద్ర , కుమారస్వామి , అనిల్, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం29 అక్టోబర్2025

# పాక పద్మ-చిరంజీవి దంపతులను సన్మానించిన యాదవ సంఘనేతలు



యాదవ సదర్ సమ్మేళన అభినందపూర్వక సన్మానంచౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ లో ఇటీవల నిర్వహించిన యాదవుల సదర్ సమ్మేళనంని,మండల యాదవ సంఘ నాయకుల సహకారంతో విజయవంతం చేసిన ఉత్సవ నిర్వాహకుడు పాక పద్మ–చిరంజీవి యాదవ్ దంపతులను యాదవ సంఘం నేతలు ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ సంఘం ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్,యాదవ సంఘ మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ సంఘ సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, నల్ల గణేష్ యాదవ్, మల్లన్న గుడి అధ్యక్షుడు ఆవుల యేసు యాదవ్,యాదవ సంఘ మండల ఉపాధ్యక్షుడు ఎర్రసాని సతీష్ యాదవ్,యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్, కడారి ఐలయ్య యాదవ్,గుండెబోయిన వేణు యాదవ్,ఎర్రసాని విజయ్ యాదవ్,ఎర్రగోని మల్లేష్ యాదవ్, వంటల రవి యాదవ్,మెండే మల్లేష్ యాదవ్,ఎర్ర సాని శేఖర్ యాదవ్,గజ్జి పాండు యాదవ్, ఆవుల మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సిహెచ్ యాదయ్య



మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము కీ చెందిన సిహెచ్ యాదయ్య.. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైఫ్ చైర్మన్ సిహెచ్ యాదయ్య తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



# అశ్వస్థతకు గురైన ఎం ఇ ఓ వై. ప్రభాకర్ ని పరామర్శించిన పి ఆర్ టి యు నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు అనారోగ్య కారణాల రీత్యా అస్వస్థతకు గురై న మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ని మధిర లోని వారి నివాసంలో పి ఆర్ టీ యు నాయకులు పరామర్శించారు.ఎం ఇ ఓ అశ్వస్థత నుండి కోలుకోవడం సంతోషాదయకమనివారు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సి ఎహె వి రవికుమార్ కొమ్ము శ్రీనివాసరావు రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వరరావు ఎస్.కె మదార్ మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ నాయకులు పురం సంగారం పిల్లి నరసింహారావు ఎండీ జమీర్ తెల్ల మేకల శ్రీనివాసరావు చేడే సతీష్ డి లింగయ్య వి వి ఎన్ రాజు వి రాములు తదితరులు పరామర్శించారు.



# మల్యాల మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్28 మల్యాల మండలములో నుకపల్లి ప్యాక్స్ ఆధ్వర్యములో మద్దుట్ల గుర్రెగుండం ఓబులాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు, ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మ రెడ్డి,మ్యక లక్ష్మన్,మిలట్రీ శ్రీను, బోయినపల్లి అరుణ్ రావు,వోలి మహమ్మద్ ,ఎక్స ఎంపీపీ రవి, కోరే రెడ్డి, చెటుపల్లి నరేష్,భూమన్న, మహిపాల్ రావు,శేఖర్ గౌడ్,నరసింహ రెడ్డి,పొన్నం మల్లేశం గౌడ్,రాజారెడ్డి,బండి రవి గౌడ్,గుగ్గిళ్ళ తిరుపతి బత్తిని మనోజ్ క్రాంతి గౌడ్ , యల్ల స్వామి రెడ్డి , పాక్స్ కార్యదర్శి అనిల్ , బండి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు మండల కన్వీనర్ గా కొమరం చంటి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల సిఐటియు నూతన కన్వీనర్ గా కొమరం చంటి ఎన్నికయ్యారు. మంగళవారం యలమంచి సీతారామయ్య భవన్లో నిర్వహించిన సిఐటియు నాలుగవ మండల స్థాయి మహాసభలలో 17 మంది సభ్యులతో సిఐటియు నూతన మండల కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులుగా కొమరం చంటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి. పద్మ మాట్లాడుతూ సిపిఎం పార్టీలో చేరి ఎస్ఎఫ్ఐ లో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసి, గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి కోసం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘాల్లో పనిచేసి నేడు కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసేందుకు సిపిఎం అనుబంధ కార్మిక సంఘమైన సిఐటియు మండల కన్వీనర్ గా కొమరం చంటి ఎన్నికవ్వడం శుభ సూచకమని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అధ్యక్షులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నూతన కన్వీనర్ కొమరం చంటి మాట్లాడుతూ కార్మికులకు చాలీచాలని వేతనలు ఇస్తూ వెట్టి చాకిరి పనిచేస్తున్నారని నిరంతరం పనిచేసిన గుర్తింపు లేదని కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ వారి జీవితాలని గడుపుతున్నారని పరిపాలిస్తున్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం చట్టం ప్రకారం 26,000 ఇవ్వాలని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి 18 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేటికి దాని అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని ఉద్యోగ భద్రత కల్పించి వారిని పర్మినెంట్ చేయాలని ఈఎస్ఐ. పిఫ్ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాదేవి, కృష్ణవేణి, నరేష్, వెంకటేష్, కుమారి, చిన్నక్క, శిరోమణి, నర్సు.,ప్రకాష్, చందు,సమ్మక్క, శ్రీను,మంగయ్య,నగేష్, జానకి తదితరులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రికల్ విభాగంతో ప్రజా బాట కార్యక్రమం.తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పిచ్చాది కూడా మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ప్రజాబాట కార్యక్రమం లో భాగంగా ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో ఐఐసిటి కాలనీ, వెంకటరమణ కాలనీ ప్రాంతాలలో పర్యటన నిర్వహించారు.ఈ పర్యటనలో ఎలక్ట్రికల్ అధికారులు డీఈ లింగమయ్య, ఏఈ సత్యనారాయణ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు, ఎస్.ఎల్.ఐ. లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు లో వోల్టేజ్ సమస్యలను వివరించగా, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అధికారులను కోరారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడటం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.కాలనీల్లో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తక్షణ చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అన్నారు,వెంటనే డీఈ లింగమయ్య స్పందిస్తూ త్వరలోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లకు బడ్జెట్ పెట్టి, రెండు నెలలలోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, అలాగే వినియోగ దారులు అందరు సకాలంలో బకాయిలు చెల్లించి అధికారులకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో లైన్ మెన్లు, ఏఎల్ఎం లు, జెఎల్ఎంలు, యాసారం నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు బోనకల్ ఎం జె పి కళాశాలవిద్యార్థులుఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ జిల్లాస్థాయిలో ప్రతిభను ఘనపరిచిన నోము ప్రవీణ్ ఈశ్వర్ రోహిత్ రాకేష్ గణేష్ రాజశేఖర్ ని అభినందించిన ఖమ్మం జిల్లా ఆర్ సి ఓ రాంబాబు ప్రిన్సిపల్ సుష్మ డి సి ఒ బోనకల్ ఎం జె పి కళాశాల విద్యార్థులు నోము ప్రవీణ్ ఈశ్వర్ రోహిత్ గణేష్ రాకేష్ రాజశేఖర్ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. జిల్లాస్థాయిలో నిర్వహించినటువంటి రగ్బీ పోటీలో చక్కని ప్రతిభ ఘనపరిచి రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా జిల్లా ఆర్సిఓ రాంబాబు ప్రిన్సిపాల్ సుష్మా డిసిఓ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు అన్ని రంగాలలో తమ ప్రతిభతో ముందుండి ఈరోజు రాస్తాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం విద్యార్థులను అభినందించారు విద్యార్థిని అభిరుచులను పరిగణంలోకి తీసుకున్న వారి ఆసక్తికి తగిన శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్స్ అయినటువంటి పి వెంకటేశ్వర్లు జి రవి ని కూడా కళాశాల యజమాన్యం అభినందించడం జరిగింది కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ అయినటువంటి పి వెంకటేశ్వర్లు జి రవి మాట్లాడుతూ క్రీడాకారుల పట్ల ఉన్న ఆసక్తి వలన తాను చెప్పిన విధంగా క్రీడల పట్ల మెలకువలని నేర్చుకోవడం వలన నిరంతరం తన్ను ప్రేమించడం వలన ఈ యొక్క విజయాన్ని సాధించగలిగారు అని వారు వివరించడం జరిగింది ఇట్టి విజయాన్ని సాధించినటువంటి విద్యార్థులను కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బృందం కూడా అభినందించడం జరిగింది

# మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించిన గండ్ర దంపతులు



ప్రజా గొంతుకు ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 28) :మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మంగళవారం ఉదయం మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాజీ జడ్పీ చైర్పర్సన్ గండజ్యోతి హరీష్ రావు ను కలిసి రామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

# పశువులకు గాలికుంట నివారణ టీకాలు



జగిత్యాల జిల్లా అక్టోబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలోతెలంగాణ రాష్ట్ర పశువైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేనుగుమట్ల గ్రామంలో గాలికుంటు (ఎఫ్.ఎమ్.డి) వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.వేనుగుమట్ల గ్రామంలో మొత్తం 670 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రైతులకు గాలికుంటు టీకా ప్రాముఖ్యతను వివరించారు.గాలికుంటు వ్యాధి పశువుల నోరు కాళ్లలో గాయాలు పాల ఉత్పత్తి తగ్గడం బలహీనత, కొన్నిసార్లు మరణం వంటి ప్రమాదకర ఫలితాలను కలిగిస్తుందని తెలిపారు.వైద్యులు వివరించిన ప్రకారం పశువుల రోగనిరోధక శక్తిని పెంచడం,వ్యాధి వ్యాప్తిని అరికట్టడం,రైతుల ఆర్థిక నష్టాలను తగ్గించడం కోసంగాలికుంటు టీకా వేయించడం అత్యంత అవసరం అని సూచించారు.రైతులు తమ పశువులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ కె. తిరుపతి గౌడ్,పశు వైద్యుడు , ప్రైమరీ వెటర్నరీ సెంటర్,వేణుగుమట్ల,సహాయక సిబ్బంది ప్రశాంత్ ( ఎల్ ఎస్ ఏ), మనోజ్, అజీజ్, గోపాలమిత్రలు శ్రీకాంత్, నరహరి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## వేగవంతం చేయాలి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో శాతానికి శాతం ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, మంజూరు చేసిన అన్ని ఇండ్లు 100% మార్కింగ్ పూర్తిచేసి, లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్‌మెంట్ దశకు చేరేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. లబ్ధిదారులకు నిధుల సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు సమకూర్చాలని, నిర్మాణంలో నిర్లక్ష్యం చూపితే మంజూరు రద్దు చేయనున్నట్లు హెచ్చరించారు. పనుల పురోగతిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, బిల్లుల చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డీఆర్‌డీవో కాళిందినీ, డిపిఓ వీర బుచ్చయ్య, ఎంపిడిఓలు, అధికారులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన కేఎల్ఆర్

మాజీ ఎమ్మెల్సీ షబ్బీర్ కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరులకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జమాత్ ఉలెమా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ గారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పటం కాంగ్రెస్ కార్యకర్తల్లో మనోధైర్యం పెంచిందని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్, ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా హఫీజ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సహా క్యాడర్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు.జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షహీన్‌నగర్‌లో ఉన్న హఫీజ్ పీర్ షబ్బీర్ నివాసంలో ముస్లిం సోదరులు, వారి కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ గారు అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు... షబ్బీర్ లేనిలోటు తీర్చలేమన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్నగారు ధన్యవాదాలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# బాలికలపట్లఅమానుష సంఘటనకు పాల్పడిన దోషులను శిక్షించాలి.

జగిత్యాల జిల్లా అక్టోబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ "కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లో జెడ్ పి హెచ్ ఎస్ లో బాలికల పట్ల జరిగిన అమానుష సంఘటనను ఖండించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేసిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు" జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న పాషా గత కొంతకాలంగా బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం బాలికలను వేధించడం జరుగుతూ వస్తుంది విషయం తెలిసి ఉపాధ్యాయులు పాషా నీ హెచ్చరించినప్పటికిని తన ప్రవర్తనను మార్చుకొనక అమ్మాయిల వాష్ రూమ్ లో సీక్రెట్ గా కెమెరా అమర్చి వీడియోలు తీసి అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేస్తున్న విషయాన్ని ఖండించడం జరిగింది. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియజేయడంలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయురాలు ను సస్పెండ్ చేయడం కాదు పూర్తిగా విధుల నుంచి తొలగించాలని మిగతా ఉపాధ్యాయ బృందాన్ని కూడా సస్పెండ్ చేయాలని నిందితుడైన పాషాను విధులనుంచి తొలగించి ఫోక్సో చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు అరవ లక్ష్మి సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ పట్టణ అధ్యక్షులు బొందుకూరు శ్రీనివాస్ కొత్తకొండ బాలన్న నరేందుల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ వేముల దేవరాజం సిరిపురం గంగారాం భాషెట్టి దుబ్బరాజం రాయికల్ రామచంద్రం కె ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# కవితమ్మ బాటలో పల్నాటి నరేష్ నేత

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటన కార్యక్రమంలో పాల్గొన్న పల్నాటి నరేష్ నేత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక సమితి వ్యవస్థాపకులు పల్నాటి నరేష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన పల్నాటి నరేష్ నేత.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటన కార్యక్రమంలో భాగంగా.. షాద్నగర్లో జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా. పల్నాటి నరేష్ నేత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు కేవలం ఉచిత బస్సు మాత్రమే ఇచ్చి మిగతా హామీలను అమలు చేయడం లేదని తెలియజేస్తూ.. ప్రజలను మేల్కొల్పి వారిలో చైతన్యం తెచ్చే విధంగా. కవితమ్మ పోరాటాలకు మేము సైతం సిద్ధంగా ఉన్నామని పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (అక్టోబర్ 28) :హనుమకొండ పట్టణంలోని భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సొసైటీ (డైరీ ) సభ్యుల సమావేశాన్ని



పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సొసైటీ సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పరకాల మహిళా డైరీ గురించి పూర్తిగా అవగాహన కల్పించిన తర్వాతే ప్రారంభిస్తామని అన్నారు. చట్ట ప్రకారం, ప్రభుత్వానిబంధనల ప్రకారం డైరీ ని ఏర్పాటు చేస్తేనే ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ సంస్థల నుండి సబ్సిడీ నిధులు రావాలంటే మన సభ్యత్వం వాటాదనం మూలధనం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మన సొసైటీకి దామర మండలం కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామన్నారు. మెజార్టీ కుటుంబాలను మన డైరీ సొసైటీలో చేర్పించుకోవాలని, మొదట పరకాల, నడి కూడా మండల కేంద్రాలలో పాలసేకరణ జరుగుతుందని, సొసైటీ మెంబర్లకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. గేదెల పెంపకం, పాల సేకరణ, దాన, పశుగ్రాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. కావున అందరూ డైరీ సొసైటీలో భాగస్వాములై, సొసైటీ పరిధిలో ఎక్కువ మహిళలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మెప్మా అధికారులు,డిసిఒ అధికారులు, ఏపీఎంలు, సీసీలు,తదితరులు పాల్గొన్నారు.



# హక్కు పత్రాలు రాని పోడు సాగు దారులందరికీ పోడుపట్టాలుఇవ్వాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా పెద్ద నల్లబెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సంగెం గ్రామంలో కొన్నే రాములు అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో గ్రామంలోని ప్రజా సమస్యలను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచిలి వంశీకృష్ణ తెలుసుకొని, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ గతంలో పోడు భూముల పట్టాలిచ్చినప్పుడు వివిధ సమస్యల కారణంగా పోడు పట్టాలు రాని పోడు సాగుదారులందరికీ తక్షణమే ప్రభుత్వం పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2004 లో ఎంపీగా ఎన్నికైన మీడియం బాబురావు నాయకత్వంలో యూపీఏ వన్ ప్రభుత్వం లో సాధించిన అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ పథకం అమలులో ఉన్న లోపాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి గ్రామాలను ఖాళీ చేపించి కార్పొరేట్ కంపెనీలు కట్టబెట్టేందుకు ఉన్న శ్రద్ధ తరతరాలుగా పోడు సాగు చేస్తున్న ఆదివాసి రైతులకు ఇచ్చేందుకు ప్రభుత్వాలు ఏమాత్రం సుముఖంగా లేవని విమర్శించారు. అట్లాగే దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ఈ పథకానికి నిధులు కేటాయింపును క్రమం క్రమంగా కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తుందని విమర్శించారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతంలోని చిన్న కారు రైతులు, వ్యవసాయ కార్మికులు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగు చేసుకుంటూ హక్కుపత్రాలు రాని సాగుదారులందరికీ పోడు పత్రాలు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా చాలామందికి రేషన్ కార్డులు రాలేదని వారందరుకి కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు, ఉబ్బ నాగరాజు, మడకం జోకయ్య, సోయం సమ్మయ్య, సోయం విజయలక్ష్మి, పరిశిక రామకృష్ణ, పరిశిక వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తన్నీరు సత్యనారాయణ రావుకు నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 28 )మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. మాజీ మంత్రి నివాసం హైదరాబాదులోని



కోకాపేటలో తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి.అనంతరం హరీష్ రావు గారిని పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించని ఆ భగవంతుని ప్రార్థించారు.



# కొండగట్టులోకార్తీకమాసం సందర్భంగా భక్తుల రద్దీ

ప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్28 మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలో ని కొండగట్టు అంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారు జామున నుంచే భక్తులు దీక్ష బట్టలు ధరించి స్వామివారి దర్శనం కోసం క్యూలలో నిలబడి దర్శనాలు సాధించారు.దేవస్థాన ప్రాంగణంలోని రావి చెట్టు వద్ద భక్తులు దీపాలును



వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాలతో వెలుగుల మయమైన వాతావరణం భక్తి పరమైన ఉత్సాహాన్ని కలిగించింది. కార్తీక మాసంలో స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, అంజనేయ స్వామి దివ్యదర్శనం పొందడం తమకు గొప్ప భాగ్యమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.దేవస్థాన అధికారులు భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



# భూమి వివరాల ఆన్లైన్‌లో తప్పిదాలు రైతులు ఇబ్బందుల్లో .. మాజీ చైర్మన్ గుండెటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కార్యాలయంలో పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ దిరాజ్ కుమార్ కు రైతుల తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల భూమి వివరాల ఆన్లైన్ నమోదు సమయంలో జరిగిన అనేక తప్పిదాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ఫలితంగా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతులు రోజూ తిరుగుతూ చెప్పులకే గీతలు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆన్లైన్ వెబ్‌సైట్‌లో సవరణలకు ఆప్షన్ లేకపోవడం వల్ల, తప్పుగా నమోదు అయిన వ్యక్తిని తహసీల్దార్ కార్యాలయంలో సంతకం చేయమని రెవెన్యూ అధికారుల ఆదేశాలు రావడం రైతులకి మరింత భారమని అందరూ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు సరిగా నమోదు కాకపోవడం వలన నకిలీ పట్టాదారులు పుట్టి అసలైన యజమానులతో వాగ్వాదాలు, వివాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ సంఘటనలు తరచూ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు.భూములు కోల్పోయిన బాధిత పట్టాదారులు రైతు భరోసా, పంటరుణాలు, పంట అమ్మకాలు వంటి హక్కుల నుండి వంచితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ పట్టాలకు స్వస్తి చెబుతూ బాధిత రైతులకు న్యాయం చేయాలని, నకిలీ పట్టాదారుల పేర్లు రద్దు చేసి అసలైన యజమానుల హక్కులు పునరుద్ధరించాలన్నారు. ఈ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. రైతుల హక్కుల రక్షణలో రెవెన్యూ అధికారులు కర్తవ్యనిష్ఠతో వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కామని శ్రీనివాస్, తూడి మధునయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జననేతపొంగులేటిజన్మదినవేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు జనహృదయనేత పొంగులేటి శ్రీనివాస్



రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు ( అబ్బులు) కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు, పొంగులేటి అభిమానులకు మిఠాయిలు తినిపించారు. అబ్బులు మాట్లాడుతూ,గత పదేండ్లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాలేరును ప్రగతి పథంలో నడిపిస్తూ,ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు చేరుస్తూ,ప్రజా నేతగా, అభివృద్ధి ప్రధాతగా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న గౌరవ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు,ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం మాజీ జడ్పిటిసి అన్నే సత్యనారాయణమూర్తి ( సత్యాలు) మాజీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు (శివాజీ ) దుమ్ముగూడెం సేవాదళ్ మండల అధ్యక్షులు కొమ్ము రంజిత్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, తోట రమేష్, మోతుకూరి శ్రీకాంత్, బొల్లి శేఖర్, పోడియం సుబ్బారావు, జెట్టి రామకృష్ణ, అయ్యప్ప రెడ్డి శ్రీధర్, పాయం వెంకటేశ్వర్లు, అల్లాడి వెంకటేష్, ఎస్కే ఖాదర్ పాషా,లంకా ప్రసాద్, జీలకర్ర వెంకటేశ్వరరావు, మద్ది శీను, మట్ట శేఖర్, యంబడి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో సీనియర్ సి.ఆర్.పి.ల సేవలు కీలకం కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాకు కేటాయించబడిన వరంగల్ సీనియర్ సి.ఆర్.పి.ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మండల, గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణపై సంబంధిత అధికారులతో సమీక్షా



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సి.ఇ.ఓ. ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో వరంగల్ మహా సమాఖ్య ఆధ్వర్యంలో 8 మంది సీనియర్ సి.ఆర్.పి.లచే 13 మండలాల్లో 15 మండల సమాఖ్యలు, 12 గ్రామ సమాఖ్యలకు ప్రత్యేక శిక్షణలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల, గ్రామ సమాఖ్యలు సుస్థిరంగా ఎదగడానికి ఈ శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. సీనియర్ సి.ఆర్.పి.ల మార్గదర్శకత్వంలో సమాఖ్యలు ఆదర్శవంతమైన సంస్థలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆయా మండలాల సెర్ప్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ కాళిందని, అదనపు డిఆర్డిఓ బి. రవీందర్, డి.పి.ఓ. కే. రవి, జిల్లా సమాఖ్య ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం29 అక్టోబర్2025



# జిల్లాలో పేకాట స్థావరల పై సీసీఎస్ పోలీసుల దాడి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 28 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో అష్టలక్ష్మి ఆలయ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పేకాట స్థావరం పై సీసీఎస్ పోలీసులు దాడి చేసి 10 మందిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 22,050/- నగదు,5 మొబైల్స్ స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం కోరుట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు.మేడిపల్లి మం. కల్వకోట గ్రామ శివారులో పేకాట స్థావరం పై దాడి చేసి 7 గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 7,320/- నగదు,7 మొబైల్స్ స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేకాట ఆడిన, నిర్వహణ స్థావరాలు ఏర్పాటు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# చేన్నారావుపేట మండల నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా మండల నాయకులు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 28 అక్టోబర్ 2025. చెన్నారావుపేట మండల కేంద్రంలో , నూతన ఎంపీడీవో వెంకటశివానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి , మండల అభివృద్ధికి తోడ్పడాలని గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ ,మండల అధ్యక్షులు మంద నరేష్ , అధికార ప్రతినిధి భూక్యా రాజు , మండల కమిటీ సభ్యులు శివ ,భాస్కర్ చందర్ కొర్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# చెరువులను పరిశీలించిన ఆర్డీఓ శేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం,ఖైతాపురం,లక్కారం పెద్ద చెరువు,చౌటుప్పల్ ఊర చెరువు లను పరిశీలించిన చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి.ఆర్డీవో మాట్లాడుతూ లక్కారం చెరువు అలుగు పోయటం మండల ప్రజలకు, రైతులకు సంతోషకరమని అన్నారు,ఇంకా రెండు రోజులు తుపాను ప్రభావం ఉందని వర్షాలు పడే అవకాశం ఉందని చౌటుప్పల్ ఊర చెరువు క్రింద ఉన్న నివాస గృహాల ప్రజలు వ్యాపారస్తులు ముందస్తుగా అపమత్రంగా ఉండాలని సూచించారు,అధికారులు కూడా చెరువును పర్యవేక్షిస్తూ అందుబాటులో ఎటువంటి సహాయచర్యలకైన సిద్ధంగా ఉండాలి అని తెలిపారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి,తహసిల్దార్ వీరాబాయి ఆర్ఐ సుధాకర్ రావు నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మొగుదాల రమేష్ గౌడ్ సందగల్ల సతీష్ కంచరకుంట్ల వెంకట్ రెడ్డి కామిషెట్టి భాస్కర్, చింతల సాయిలు మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు,

# కొనుగోలు కేంద్రాల ప్రారంభం





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రామాజీపేట్ , మూటపెల్లి మరియు కొత్తపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి , వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరక్టర్లు బేతి లక్ష్మి, మండల వసంత,బోడ భూమరాజం,గుండ నరేష్, నాయకులు వాసరి రవి, బెజ్జంకి మోహన్, హరీష్ రావు, ఆకుల మహేష్,బి.అనిల్ కుమార్, బి. రాజశేఖర్, మందుల శ్రీనివాస్, వెంకటరెడ్డి, రాజేందర్, బతిని రాజేశం, నర్సయ్య, చింతలపల్లి గంగారెడ్డి, మందుల నరేష్, గంగారెడ్డి, సంఘ సీఈఓ ఎలిగేటి రవికుమార్, సెంటర్ ఇంచార్జి సురేష్, పల్లికొండ మహేష్, కళ్యాణ్, మరియు రైతులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నూతన 33/11కె వి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం



ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండలం పరిధిలోగల లక్ష్మీపురం బ్రాహ్మణపల్లి మరియు చిరునవ్వుల గ్రామాలలో నూతన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా వోల్టేజ్ సమస్యల పరిష్కారం వ్యవసాయం మరియు పరిశ్రమలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందుబాటులో ఉంచడం లక్ష్యంగా ఈ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి వారికి తక్షణమే సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసి ఈ మండలాల పరిధిలోగల పరిసర గ్రామాలకు మెరుగైన విద్యుత్ వసతులు అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# గ్రూప్ - 1 ఎంపిడిఓలు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగాకలిసినసందర్భం



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గ్రూప్-1 నియామకాలలో భాగంగా పెద్దపల్లి జిల్లాకు కేటాయించబడిన ముగ్గురు ఎంపీడీవోలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రూప్%-%1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్‌కు చెందిన కంకణాల శ్రీజా రెడ్డి, 609 ర్యాంకు సాధించిన జగిత్యాల జిల్లాకు చెందిన వేముల సుమలత, 446 ర్యాంకు సాధించిన కరీంనగర్‌కు చెందిన సాదినేని ప్రియాంకలను పెద్దపల్లి జిల్లా కేడర్‌కి కేటాయించారు. వీరిలో శ్రీజా రెడ్డిని మంథని ఎంపీడీవోగా, సుమలతను అంతర్గాం ఎంపీడీవోగా, ప్రియాంకను కమాన్‌పూర్ ఎంపీడీవోగా కలెక్టర్ నియమించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొత్తగా నియమితులైన ఎంపీడీవోలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# వానాకాలం పంట కొనుగోలు సకాలంలో పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం వానాకాలం పంటలను నాణ్యత ప్రమాణాలతో పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి సంబంధిత అధికారులతో పంట కొనుగోలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడ ఎప్పుడు వరి కోతలు జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని, భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో రెండు రోజుల పాటు ఎక్కడా వరి కోతలు చేయవద్దని రైతులకు తెలియజేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, హమాలీలు అందుబాటులో ఉంచాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు జెనరేట్ చేసి, 24 గంటల్లో మిల్లులకు తరలించి, 48 గంటల్లో రైతులకు డబ్బులు జమ చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్నే కొనుగోలు చేయాలని, పెద్దపెల్లి జిల్లా ధాన్యం కొనుగోలు పూర్తయ్యాకనే ఇతర జిల్లాల ధాన్యం మిల్లులకు కేటాయించాలన్నారు. పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకొని మద్దతు ధరకు విక్రయించాలని, మొక్కజొన్న పంటకు 14 శాతం తేమ రాగానే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు. నవంబర్ 7 లోపు అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఆ తర్వాత వీలు ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.



# గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా.

పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 28 :మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో గొల్ల అంజయ్య గారికి సీఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) 15వేల రూపాయల చెక్కును అందజేసిన పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవ రెడ్డి యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,ఈ సందర్భంగా మురళి గౌడ్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేయడం ఏమనగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నాం గ్రామానికి దాదాపుగా 60 లక్షల రూపాయల నిధులను సాంక్షన్ చేయించడం జరిగింది.ఇందులో ఇప్పటికే 30 లక్షల వరకు పనులు పూర్తి చేయడం జరిగింది.సిసి రోడ్లు గాని, మొదటి విడతగా 10 లక్షల రూపాయలతో స్కూల్ ప్రహరీ గోడ గాని ఇలా చెబుతూ పోతే మండలంలోని ఎక్కడా లేనివిధంగా మన గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు తీసుకురావడం గాని, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే గాని, అదేవిధంగా ఎవరైనా అత్యవసరంగా హాస్పటల్లో చికిత్స పొందుతూ ఇబ్బందులు ఉన్నప్పుడు వారి సొంత డబ్బులతో సహాయ సహకారాలు అందించడం అదేవిధంగా మన బొమ్మిడాల శంకరన్న ద్వారా కూడా హాస్పటల్లో బిల్లును తగ్గించడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం కావున గ్రామ ప్రజలందరూ మీ ఆదరణ మాకుంటే ఇంకెన్నో అభివృద్ధి పనులు ఇంకెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్తాము ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని ఆదర్శగ్రామం గా చేస్తాం మాటలో కాదు చేతల్లో చేస్తాం అన్ని గ్రామ ప్రజల్ని కోరడం జరిగింది.అలాగే వచ్చే స్థానికసంస్థల ఎన్నికలో మాకు మీ అమూల్యమైన ఓటు వేసి దీవించండి అన్ని గ్రామ ప్రజల్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రామా గౌడ్,గుర్రాల బాలేష్ , పిల్లి మధు,పెద్దపులి సతీష్ , సాలె దశరథ , గొల్ల స్వామి , కనుకుంటా కృష్ణ, కొత్తపల్లి నాగేష్ , నర్సింలు గౌడ్ , బుర్ర లింగం , తలారి హనుమంతు రవీందర్, పిల్లి సుధాకర్ అందె నర్సింలు, రంగప్ప బాలేష్, పెద్దపులి రమేష్, బోను కృష్ణ, బండారి శ్రీకాంత్, సంద్ర విష్ణు,విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# మర్రిగూడ తహసిల్దార్ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం సిబ్బంది కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మర్రిగూడమండల మెడికల్ అధికారి డాక్టర్ శాలిని, డాక్టర్ దీపక్ల ఆధ్వర్యంలో ఈ క్యాంపు జరిగింది. కార్యాలయ సిబ్బంది కి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, డీటీ నిర్మలాదేవి, సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్ తో పాటు ఫార్మసీ స్ట లు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా జిల్లా రాజకీయ తరగతులను జయప్రదం

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి జి రామయ్య పిలుపు. ...ఈరోజునేలకొండపల్లిలోపెద్దపాకవెంకన్న అధ్యక్షుతన జరిగిన ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా పాలేరు ఏరియా కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతు నవంబర్ 9న నేలకొండపలి జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా జిల్లా రాజకీయ తరగతులను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చేరు. ఈ క్లాస్ లు కార్మిక వర్జ%శీ% చేతన్యం కావడానికి ఉపయోగ పడతాయి ప్రస్తుత%శీ% కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లు కార్మిక లకు హక్కులు లేకుండా కాలరస్తున్నారు కావున ఇలాంటి పరిస్థితి లలో కార్మిక వర్గం రాజకీయాలు నేర్చుకొని పాలకవర్గాలను కూల్చిడానికి చేతన్యవంతులై కార్మికులు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమం లో ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్, యడ్లపల్లి ఉపేందర్, లెనిన్. జి మాదావరావు. ఆజాద్ .వెంకటేశ్వర్లు వీరంకి వెంకన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు "....

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి.. కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అక్రమాలు, అవినీతిని నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో విజిలెన్స్ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన చెప్పారు %-% ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో నిబద్ధతతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పారదర్శకతతో పనిచేస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వం ప్రతిష్ట కూడా మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడం మనందరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, పరిపాలన అధికారి శ్రీనివాస్, విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం

## రక్తదానం చేసిన పోలీస్ సిబ్బంది

ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (అక్టోబర్ 28) : హనుమకొండ జిల్లా పరకాల డివిజన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పరకాల పోలీస్ డివిజన్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పరకాల, ఆత్మకూర్, శాయంపేట సర్కిళ్లకు చెందిన సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు "అమరవీరుల త్యాగాలు మనందరికీ ప్రేరణ. వారి జ్ఞాపకార్థం రక్తదానం చేయడం సామాజిక బాధ్యత" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతి కుమార్, ఆత్మకూర్ సీఐ సంతోష్, శాయంపేట సీఐ రంజిత్ రావ్, శాంపేట ఎస్సై పరమేశ్వర్, ఆత్మకూర్ ఎస్సైతిరుపతి, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి శిశు ప్రాణ రక్షణలో విజయవంతం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజూలపల్లి మండలం వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన లావణ్య భర్త భువనేశ్వర్ బీపీ అధికంగా ఉండటంతో ఈనెల 06 పెద్దపల్లి జిల్లా మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చేర్చుకున్నారు. బీపీ నియంత్రణలోకి రాకపోవడంతో ఈనెల 07న అత్యవసర సర్జరీ చేశారు. బాబు 1.3 కేజీల బరువుతో జన్మించాడు. శ్వాసకోశ సమస్యలు ఎదురుకావడంతో ఎస్ఎన్‌సీయూలో %జ-గ్రాూ% యంత్రం ద్వారా రెండు రోజులు కృత్రిమ శ్వాస అందించారు. ఆ తరువాత రెండు రోజులపాటు నాసల్ ప్రాంగ్ ద్వారా శ్వాసనిచ్చి, తర్వాత స్వయంగా శ్వాస తీసుకునే స్థాయికి చేరుకున్నాడు. తల్లి పాలను తీసి స్పూన్ ద్వారా బాబుకి ఇవ్వడం కొనసాగించారు. "కంగారు మదర్ కేర్" పద్ధతి శిక్షణ ఇవ్వడంతో బాబు బరువు 1.512 కేజీలకు పెరిగింది. తల్లి పూర్తిగా జాగ్రత్తలు తెలుసుకున్న తర్వాత బాబును మంగళవారం డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎన్‌సీయూ వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ అభినందించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేసిన ఎస్ఎన్‌సీయూ విభాగంలో ఇప్పటివరకు 300కుపైగా శిశువులకు చికిత్స అందించామని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.



## చీమలపేటలో పురాతన నాణాల కలకలం వెలుగులోకి వచ్చిన వెండి, రాగి, ఇత్తడి నాణాలు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం చీమలపేట గ్రామానికి చెందిన తొంటి రాజు అనే వ్యక్తి తన ఇంటి స్థలాన్ని (ఏడు గుంటలు) ఈనెల 25న బ్లేడ్ ట్రాక్టర్‌తో చదును చేయిస్తుండగా పురాతన కాలానికి చెందిన పది నాణాలు బయటపడ్డాయి. ఈ విషయాన్ని భూమి యజమాని తొంటి రాజు జూలపల్లి ఎస్సైకి 27-10-2025 ఉదయం 10 గంటలకు తెలియజేయగా, ఎస్సై వెంటనే మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం రెవెన్యూ అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి స్థానికులను విచారించి, పంచనామా నిర్వహించి నాణాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని స్థానిక గోల్డ్‌స్మిత్ వద్ద పరిశీలించగా అవి వెండి, రాగి, ఇత్తడి మిశ్రమాలతో తయారై 111.50 గ్రాముల బరువుతో ఉన్నాయని వెల్లడించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రాచీన నాణాలు లేదా వస్తువులు ఏవైనా దొరికినపుడు వాటిని దాచుకోవడం, అమ్మడం లేదా కొనడం "ఏంటిక్యూటీస్ అండ్ ఆర్ట్ ట్రెజర్స్ యాక్ట్-1972" ప్రకారం నేరమని, తక్షణమే పోలీసు లేదా రెవెన్యూ అధికారులకు అప్పగించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, సిఐ సుల్తానాబాద్ జి.సుబ్బారెడ్డి, ఎస్సై చి.సనత్‌కుమార్ పాల్గొన్నారు.